



వలంటీర్లు ఏర్పాటు చేసిన సచివాలయాల గ్రూప్‌లకు నేటికీ కొనసాగుతున్న జగన్ ప్రొఫైల్ పిక్‌లు

● ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు కారుపై దాడి చేస్తున్న వైసీపీ కార్యకర్తలు



ఉల్లంఘనలు.. దాడులు

- కోడ్ వచ్చినా తగ్గని వైసీపీ నేతలు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెట్రేగిపోతోన్న వైసీపీ
- గుంటూరు, కొల్లిపరల్లో అభ్యర్థుల సమక్షంలోనే దాడి
- అధికారులు హెచ్చరిస్తోన్నా వైసీపీ ప్రచారంలో వలంటీర్లు
- పోలీసుల అండతో టీడీపీ సానుభూతి పరులపై వేధింపులు

అధికారం మాది.. మా ఇష్టం.. మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు.. మనకు కూడా అనుమతులు అవసరమా.. మనపై కేసులు పెట్టే ధైర్యం అధికా రులకు ఉందా.. అని ఇంత కాలం వైసీపీ నాయకులు బరితెగించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా వారు అదే పంథా కొనసాగి స్తున్నారు. ప్రత్యర్థులపై దాడులు.. అనుమతి లేకుం డానే సమా వేశాలు.. వలంటీర్లతో ప్రచారాలు.. పంపకాలకు ఎన్నికల తాయి లాలు సిద్ధం.. తదితరాలతో వైసీపీ నాయకులు చెలరేగి పోతు న్నారు. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన అధికారులు పట్టిం చు కోకపోవడం.. అధికార పార్టీ నేతలను కట్టడి చేయా ల్సిన పోలీసు ల మౌనంతో వైసీపీ నాయకులు ఎక్కడి కక్కడ తమకు అడ్డే లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నా రు. దాడులతో ప్రతిపక్ష పార్టీలను భయ భ్రాంతులకు గురి చేసి ఎన్నికలు జరుపుకో వాలనే ప్రయత్నాలు మొదలుపెట్టారన్న విమర్శలు, ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. ఇక ఎన్నికల అక్రమాలకు అంతే లేకుండా పోతోంది. ఇం దుకు బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరి ధిలో జరిగిన పలు ఘట నలు నిదర్శ నంగా కనిపి స్తున్నాయి.

వలంటీర్ల వాట్సాప్ ప్రొఫైల్ పిక్‌లో జగన్ ఫొటో

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి ఐదు రోజులు గడిచినా ఇంకా వలంటీర్లు వైసీపీ వ్యామోహంలోనే ఉన్నారు. మండల /డివిజన్/గ్రామ స్థాయి నాయకులతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. అంతేకాకుండా వలంటీర్లు ప్రాతినిధ్యం వహి స్తున్న క్లస్టర్ల పరిధిలోని కుటుంబాలతో గతంలో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపు ప్రొఫైల్ పిక్‌గా జగన్ బొమ్మని నేటికీ కొనసా గిస్తున్నారు. ఆ గ్రూపు ద్వారానే నిత్యం ప్రభుత్వ పథకాలు, వైసీపీ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సభ్యులకు షేరింగ్ చేస్తున్నారు. తాము ప్రభుత్వ ఖజానా నుంచి గౌరవ వేతనం పొందు తున్నామన్న విషయం మరిచి వైసీపీ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఈ రెండు నెలలు మాకోసం పని చేయండి.. నెలకు రూ. 15 వేల చొప్పున ఇస్తాం. ఒకవేళ ఈసీ మిమ్మల్ని తీసేసినా తిరిగి అధికారంలోకి తామే వస్తామని, రాగానే మళ్లీ మీ పోస్టు మీకేనంటూ వైసీపీ నేతలు వారిని నమ్మిస్తున్నారు.

అనుమతి లేకుండా సభ

రేపల్లె: కోడ్ వచ్చిన నేపథ్యంలో సభలకు, సమా వేశాలకు అనుమతి తప్పనిసరి. అయితే రేపల్లెలో అధికార పార్టీ నాయకులు బరితెగించి అనుమతి లేకుండానే సభ నిర్వహించారు. అధికారులు అడ్డు కున్నా వారిని ఖాతరు చేయకుండా కొనసాగించారు. రేపల్లె 1వ వార్డు కృష్ణుని దేవాలయం వద్ద బుధ వారం వైసీపీ అభ్యర్థి ఈవూరి గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశమే ఇందుకు నిదర్శనం. సభకు ప్రజల్ని మెప్మా సిబ్బంది, వలంటీర్లు పథకాలు రావ ని భయపెట్టి తీసుకురావడం విశేషం. విషయం తె లుసుకున్న ఎన్నికల డీటీ, రూట్ ఆఫీసర్ అను మతి తీసుకోకుండా జనాన్ని తరలించి సభను ఎలా నిర్వ హిస్తారని నిలదీశారు. తక్షణమే సభను ము గిం చాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే వారి మాట లను లెక్కచేయని అధికార పార్టీ నాయకులు సభను కొనసాగించారు. ఈ సభలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్, మాజీ ఎమ్మెల్యే దేవినేని , వైసీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణ, చైర్‌పర్సన్ కట్టా మంగ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎన్నికల నిబం ధనల ఉల్లంఘనలపై కేసు నమోదు చేసినట్లు ఎన్ని కల రిటర్నింగ్ ఆఫీసర్ హేలా సోరాన్ తెలి పారు.



కృష్ణుని గుడి వద్ద అనుమతి లేని ఎన్నికల సభలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి

గుంటూరు, బాపట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ వచ్చింది. ఇక అధికారులు కఠినంగా ఉంటా రు.. అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తకుండా వారి ఆగ డాలను కట్టడి చేస్తారు.. ఎన్ని కల సంఘం జోక్యంతో వైసీపీ నాయకులు కూడా తగ్గతారు.. అని అందరూ ఊహించారు. అ యితే అధికార పార్టీ నాయకులు తమ ధోరణి, పంథాను వీడటం లేదు. దాడులు.. దౌర్జన్యాలతో పెట్రేగి పోతున్నారు. ఎన్నికల్లో విజయమే కీలకంగా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అడ్డదారులను, ఓట్ల అక్రమాలతో ఎన్ని కల గండం గట్టెక్కాలనే నిర్ణయానికి పాలక పార్టీ వచ్చినట్లుగా వారి తీరును బట్టి అర్థమ వుతోంది. కోడ్ ఆంక్షలను కూడా లెక్క చేయ కుండా యథేచ్ఛగా దాడులకు దిగుతూ, వలంటీర్ల ను ఇష్టారీతిన వాడేస్తూ వ్యవస్థలకే సవాల్ విసిరే పనిలో వైసీపీ నిమగ్నమైందన్న విమర్శలు వస్తున్నాయి. మొన్న పల్నాడు జిల్లా మాచర్ల, బుధవారం గుంటూరు, కొల్లిపర తదితర ప్రాంతాల్లో దాడుల పరంపరను వైసీపీ కొనసాగిస్తోంది. మరోవైపు ఖాకీలను ఉపయోగించి టీడీపీ సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయించిన ఘటన మొన్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని బల్లికురవలో జరి గింది. ఓటమి భయంతో వైసీపీ తొక్కని అడ్డదారులు లేవని టీడీపీ ఆరోపిస్తోంది. తాయిలాల పంపకాన్ని అడ్డుకున్నందుకు టీడీపీ శ్రేణులతో వైసీపీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగిన ఘట న సత్తెనపల్లి పరిధిలో జరిగింది. ఈ ఘటనలన్నీ కూడా కోడ్ అమల్లోకి వచ్చాక జరిగినవే కావడం వైసీపీ నేతల్లో ఉన్న అస హనానికి సూచికగా కనబడుతోంది.

గుంటూరు కమిషనర్ ఉత్తర్వులు బేఖాతర్

గుంటూరు(కార్పొరేషన్): గుంటూరు నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్‌ల వద్ద పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నికల ప్ర చారంలో పాల్గొనవద్దని కమిషనర్ కీర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే వాటిని పలువురు ఉద్యో గులు ఏమాత్రం ఖాతరు చేయడంలేదు. మే యర్ మనోహర్ నాయుడును చిలకలూరిపేట వైసీపీ అభ్యర్థిగా ఉన్నారు. ఆయన ప్రతిరోజు చిలకలూరిపేట నియోజకవర్గంలో పర్యటిస్తు న్నారు. అయితే మేయర్ వద్ద పనిచేసే కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆయనతోపాటు ఎన్ని కల ప్రచారంలో పాల్గొంటున్నారు.

సత్తెనపల్లిలో ఎన్నికల చీరలు



సత్తెనపల్లి: సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అనుచరుడైన కళ్లం విజయభాస్కరరెడ్డికి చెందిన కేవీఆర్ మార్టులో 1684 చీరలను బుధవారం ఎన్నికల అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో పంపిణీకి చీరలను సిద్ధం చేశారని టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరా వులు నియోజకవర్గ ఎన్నికల అధి కారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు చెందిన నోడల్ అధి కారి కేవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం కేవీఆర్ మార్టులో తనిఖీలు చేశారు. తనిఖీల సమాచారంతో విజయభాస్కరరెడ్డి మార్టు వద్దకు రాగా అప్పటికే అక్కడ గుమికూడిన టీడీపీ నేతలను చూసి రెచ్చగొట్టేలా మాట్లాడారు. దీంతో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సీఐ శ్రీనివాసరావు ఇరువర్గాలను చెదర గొట్టారు. చీరల బాక్సులపై సీఎం జగన్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫొటోలున్నాయి. కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న చీరలను తహసీల్దారు కార్యాలయానికి తరలించారు.



చీరల బాక్సులు

ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి కారుపై దాడి

గుంటూరు: ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి కార్యాలయంలో వలంటీర్లకు నగదు, తాయిలాలు పంచు తున్నారనే సమాచారంతో అక్కడకు వెళ్లిన టీడీపీ అభ్యర్థి బూర్ల రా మాంజనేయులు కారుపై బుధ వారం వైసీపీ వర్గీయులు దాడికి తెగబడ్డారు. దీనిపై నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వెళ్లగా అక్కడ పోలీసుల సాక్షిగానే మరోసారి వైసీపీ వర్గీయులు దాడికి ప్రయత్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. ప్రత్తి పాడు వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ గుంటూరులోని జేకేసీ కళాశాల రోడ్డులో కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఇందులో రెండు రోజులుగా వలంటీర్లతో సమావేశాలు నిర్వహిస్తూ వారికి నగదు, తాయిలాలు పంపిణీ చేస్తున్నట్లు టీడీపీ అభ్యర్థి రామాం జనేయులుకు సమాచారం అందింది. దీంతో వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన ముఖ్య నేతలతో వైసీపీ అభ్యర్థి కార్యాలయం వైపు వెళ్లారు. అయితే వీరి రాకను గమనించిన వైసీపీ వర్గీయులు ఆయన కారును చుట్టుముట్టి అద్దాలు ధ్వంసం చేసి టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారు. సమాచారం అందుకుని అక్కడికి వచ్చిన నల్లపాడు పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపారు. టీడీపీ నేతలు అక్కడకు వెళ్ళే సరికి కొంత మంది వలంటీర్లు పారిపోయారు. మరి కొందరు అక్కడే ఉండగా వారి వీడియోలను టీడీపీ నేతలు చిత్రీకరించి ఎన్నికల కమిషన్‌కు పంపారు. కాగా రామాంజ నేయు లు అక్కడి నుంచి నేరుగా నల్లపాడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. వారి వెంటే వైసీపీ వర్గీయులు కూడా అక్కడకు చేరుకోగా అక్కడ పోలీసుల సాక్షిగా మరోసారి దాడికి దిగారు. తీవ్రస్థాయిలో హెచ్చరికలు, బెదిరించారు. వారిని పోలీసులు అదుపు చేశారు. ఆ తర్వాత బలసాని కిరణ్‌కుమార్ కూడా నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ పార్టీ అభ్యర్థి కార్యాలయంపై దాడికి వచ్చి వలంటీర్లపై దౌర్జన్యం చేశారని రామాంజనేయులుపై గుంటూరు లోక్‌సభ వైసీపీ అభ్యర్థి కిలారి రోశయ్య, ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, తూర్పు వైసీపీ అభ్యర్థిని నూరి ఫాతిమా, జీడీసీసీ చైర్మన్ లాలు పురం రాము తదితరులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతల ఫిర్యాదు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ వలంటీర్లకు తాయిలాలు పంచు తూ కులాలు, పార్టీల వారీగా ఓటర్లను గుర్తించేందుకు జరుగు తున్న ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన తమపై వైసీపీ వర్గీ యులు దాడికి దిగాయని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రత్తి పాడు ఉమ్మడి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నసీర్ అహ్మద్, కనపర్తి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, ఎన్‌వీవీఎస్ వరప్రసాద్(బుజ్జి), వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కల్లూరి శ్రీనివాసరావు తదితరులు అదనపు ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు ఇచ్చారు. కిరణ్ కుమార్ కార్యాలయానికి సుమారు 200 మీటర్ల దూరంలో కార్యకర్తలతో మాట్లాడుతుండగా వైసీపీ వర్గీయులు సుమారు 30 మంది కారు మీద దాడి చేసి అద్దాలను పగలగొట్టి, మా కార్యాలయం వద్ద మీకేం పని అని కులం పేరుతో దుర్భాషలాడుతూ ఉద్దేశపూర్వ కంగా తనపై దాడి చేశారని రామాంజనేయులు తెలిపారు.

ఇరువర్గాలపై కేసులు : ఎస్పీ తుషార్ డూడీ

ప్రత్తిపాడు ఘటనలకు సంబంధించి నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తుషార్‌డూడీ తెలిపారు. దర్యాప్తులో బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



అదనపు ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు చేస్తున్న రామాంజనేయులు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు

జనసేన నాయకుడి కారుపై దాడి

కొల్లిపర: కొల్లిపర మండలం వల్లభాపురంలో బుధవారం జనసేన నాయకుడు భీమవరపు వేణుగోపాల్‌రెడ్డి కారుపై రాళ్లదాడి జరిగింది. జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గ్రామంలో నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. వేణుగోపాల్‌రెడ్డి తన కారును పార్కింగ్ చేసి సమావేశంలో పాల్గొన్నారు. వేణుగోపాల్ రెడ్డి ఇటీవల అధిక మంది కార్యకర్తలను జనసేన పార్టీలోకి చేర్చారు. దీంతో కక్షగట్టిన అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఆయన కారుపై రాళ్లు విసిరారు. దీంతో కారు అద్దాలు పగి లిపోయాయి. నాదెండ్ల మ నోహర్ కారును పరిశీలిం చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని వేణుగోపాల్‌రె డ్డికి సూచించారు.



ధ్వంసమైన కారును పరిశీలిస్తున్న మనోహర్

వలంటీర్ల ప్రచారాలు..







ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో వలంటీర్లను పార్టీ కార్యకర్తల్లాగా వాడుకుం టున్నారు. టీడీపీ సానుభూతి పరుల వివరాలను వారి ద్వారా సేక రిస్తున్నారు. వైసీపీకి ఓటే వేయకపోతే సంక్షేమ పథకాల అందవని లబ్ధిదారులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వైసీపీ నాయకులు వెనక్కి తగ్గ కుండా ఇష్టారీతిన వలంటీర్ల సేవలను వైసీపీ వినియోగించు కుంటోంది. మంగళవారం రాత్రి బల్లికురవ మండలం కొప్పెరపాడు లో మండల వైసీపీ కన్వీనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో వలం టీర్ పాల్గొన్నాడు. అద్దంకి మండలం గోపాలపురంలోనూ వైసీపీ ఇన్‌చార్జితో కలిసి వలంటీర్ పాల్గొనడం బరితెగింపునకు నిదర్శనం. వినుకొండ మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు, నరసరావుపేట పార్లమెంటు వైసీపీ అభ్యర్థి అనిల్ కుమార్‌యాదవ్ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో గ్రామానికి చెందిన వలంటీర్లు వజ్జ రామకోటేశ్వరరావు, పిలికదుపుల నాగరాజు, గుమ్మ వెంకటేశ్వర్లు పాల్గొని సందడి చేశారు. బెల్లంకొండలో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టిన నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి వలంటీర్ పర్వతం రాములు ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఓటర్లకు కరపత్రాల పం పిణీతో పాటు పార్టీకి అనుకూలంగా నినాదాలు కూడా చేశారు. దీనిపై టీడీపీ నాయకులు పెదకూరపాడు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.

ఖజానా ఖాళీ

- ఏప్రిల్ 1 తర్వాతే జీతాల బిల్లులు
- ట్రెజరీ శాఖ డైరెక్టర్ నుంచి ప్రత్యేక ఆదేశాలు
- ఖజానా వట్టిపోవటంతో వెబ్‌సైట్ పేరిట కాలయాపన
- 20 వేలమంది ఉద్యోగులు.. 22 వేల మంది పెన్షనర్లకు తిప్పలు





గుంటూరు సిటీ, మార్చి20: ఆర్థిక క్రమశిక్షణ లేని ప్రభుత్వ పాపాలు ఉద్యోగులు, పెన్షనర్ల పాలిట శాపాలుగా మారాయి. మార్చి నెల జీతం కోసం కూడా రోజుల తరబడి ఎదురు చూడా ల్సిందే. ఖజానా పూర్తిగా వట్టి పోవటంతో ట్రెజరీ శాఖ డైరెక్టర్ ఇచ్చిన తాజా ఉత్తర్వులు చర్చ నీయాంశంగా మారాయి. మార్చి నెల జీతాల బిల్లులు ఏప్రిల్ 1 తర్వాత అనుమతించాలని జిల్లా ఖజానా అధికారు లకు ఆదేశాలు అందాయి. ఏప్రిల్ 1 తరు వాత మాత్రమే ఆయా బిల్లులకు సీఎఫ్ ఎంఎస్ నుంచి బ్యాచ్ నెంబర్‌లు కేటాయి స్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బిల్లుల సమర్పణకు ఏప్రిల్ 1 ని గడువుగా నిర్ణ యించడం వలన జీతాలు పడటానికి చాలా సమయం పడుతుంది. కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభం కావడం వల్ల వెబ్‌సైట్‌లో మార్పుల వల్ల జీతాల బిల్లుల స్వీకరణకు సమయం పడుతుందని ట్రెజరీ శాఖ చెబుతున్నప్పటికీ వాస్తవాలు వేరేగా ఉన్నాయి. ఖజానాలో నిధులు పూర్తిగా అడుగంటడం తో ప్రభుత్వం వెబ్ సైట్ మార్పు వ్యవ హా రం సాగదీస్తున్నట్లు చెబు తున్నారు.

ప్రతి సంవత్సరం జరిగేదే..

ఆర్థిక సంవత్సరం ఆరంభం లో వెబసైట్ మార్పు అనేది ఎ ప్పుడూ జరుగుతూనే ఉం టుంది. అయినప్పటికీ అదం తా మార్చి 20వ తేదీ నాటికి జరిగిపోయేది. మార్చి 21 నుంచి యథా విధిగా జీతాల బిల్లులు అనుమతించి ఉద్యోగులు, పెన్షనర్లకు ఇబ్బంది లేకుండా చేసేవారు. ఈ సంవత్సరం అందుకు విరు ద్ధంగా జరిగింది. వెబ్‌సైట్ మార్పు అనేది సహజ ప్రక్రియలో భాగమే అయినా కావాలని కాలయాపనకు తెరలేపినట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

21న సమర్పిస్తే ఎప్పుడో పడేవి..

జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు, పెన్ష నర్ల జీతాలు, పెన్షన్లు ఏ నెల కూడా మొదటి తేదీన అందుకో లేదు. చివరకు ఆర్థిక సంవత్సరం ఆరంభంగా పిలిచే ఫస్ట్ క్వార్టర్‌లో కూడా సకాలంలో చెల్లింపులు జరగలేదు. ప్రతి నెల జీతాల బిల్లు లు 17వ తేదీ నుంచి 25 వరకు ఆయా డీడీ (డ్రాయింగ్ అధికారులు) ఆన్‌లైన్‌లో సం బంధిత ఖజానాకు పంపేవారు. అక్కడ అధికారులు పరిశీలించి వాటిని సీఎఫ్ ఎంఎస్‌కు పంపేవారు. నిధుల సౌలభ్యత ను బట్టి ప్రభుత్వం జీతాలు, పెన్షన్లు చెల్లిస్తూ వచ్చేది. ప్రతి నెల 1వ తేదీ నుంచి 25 తేదీ వరకు జీతాలు విడతల వారీగా జమ అవుతూ ఉండేవి. కాంట్రా క్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అయితే ఒక్కోసారి రెండు, మూడు నెలల తర్వాత కూడా చెల్లింపులు జరుగుతూ ఉండేవి.

వేలాదిమందికి ఇక్కట్లే..

గుంటూరు జిల్లాలో 20 వేలమంది ఉద్యోగులు, 22 వేల మంది పెన్షనర్లు వున్నారు. వీళ్ళు కాక కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉన్నారు. వీరంతా మార్చి నెల జీతం కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్ప డటంతో ఆందోళన చెందుతున్నారు. బ్యాంక్ ఈఎంఐలు, ఇంటి అద్దెలు, ఇతర అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందు తున్నారు.

కట్టుకున్న వాడే కాలయముడు

గ్రామ శివారు పొలాల్లోకి తీసుకెళ్లి హత్య

వేటపాలెం(చీరాలటౌన్), మార్చి 20: అను మానం పెనుభూతంగా మారి జీవితాంతం తోడుగా ఉంటానని ప్రమాణం చేసి ఓ మహి ళ జీవితాన్ని కాల రాసిన భర్త ఉదంతమిది. బుధవారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరి ధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు.. వేటపాలెం మండల పరిధిలోని రోశయ్యకాలనీకు చెందిన దేవర లక్ష్మీనారాయణ, నల్లగొండకు చెందిన లక్ష్మీ(35) సుమారు 15 ఏళ్ల క్రితం ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి 13 ఏళ్ల వరుణ్ తేజ్, ఎనిమిదేళ్ల శరణ్య ఉన్నా రు. లక్ష్మీనారాయణ ప్రైవేటు వాహన డ్రైవ ర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొంతకాలంగా భార్య ప్రవర్తనపై అనుమానం పెరిగి పలుమార్లు గొడవలు పడ్డారు. ఈక్ర మంలోనే రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో పంచాయితీలు కూడా జరిగాయి. ఇదిలా ఉండగా బుధవారం ఉదయం భార్యాభర్తలు గ్రామ శివారు పొలాల్లోకి మాట్లాడుకోవాలని వెళ్లారు. పథకం ప్రకారం లక్ష్మీ గొంతుకకు చున్నీ బిగించి హతమార్చాడు. అనంతరం కుమారుడికి ఫోన్ చేసి కొంచెం ఉప్పు, మంచి నీళ్లు తీసుకురమ్మని చెప్పాడు. నేలకొరిగి ఉన్న తల్లిని చూసి అమ్మ ఎందుకు అలా ప డుకుంది అని తండ్రిని ప్రశ్నించాడు. తర్వాత చెప్తాను వెళ్లిపొమ్మని పంపేశాడు. ఆ తర్వాత లక్ష్మీనారాయణ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించి కేసు నమోదు చేశారు. ఘటనా స్థలంలో ఉన్న కర్ర, పార, చున్నీ లను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీనారాయణ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఏపీ డీఎస్సీ ఎస్‌జీటీ మోడల్ ప్రశ్నలు

విద్యా దృక్పథాలు

1. ప్రజాస్వామిక విలువ
   1) అసహనము
   2) సామాజిక సున్నితత్వం లేకుండుట
   3) స్వీయ స్పృహ 4) తోటివారనే భావన
2. **విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం, తరగతిలో 150 మంది పిల్లల కంటే ఎక్కువ ఉంటే నియమించాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య?**
   1) నలుగురు 2) ముగ్గురు
   3) ముగ్గురు, ఒక ప్రధాన ఉపాధ్యాయుడు
   4) ఐదుగురు, ఒక ప్రధాన ఉపాధ్యాయుడు
3. **భారతదేశం బాలల హక్కుల ఒడంబడికపై సంతకం చేసింది. ఈ ఒడంబడికలోని అతి ముఖ్యమైన సూత్రాలు**
   1) పాల్గొనే హక్కు, వ్యవస్థీకరణ హక్కు, సమాచార హక్కు
   2) విద్యాహక్కు, వ్యవస్థీకరణ హక్కు, సమాచార హక్కు
   3) పాల్గొనే హక్కు, సమానత్వం హక్కు, సమాచార హక్కు
   4) పాల్గొనే హక్కు, విద్యా హక్కు, సమాచార హక్కు
4. **ఇచ్చిన వాక్యాలను చదవండి. కింది వాక్యాలకు సంబంధించి ప్రముఖమైంది**
   -వ్యత్యాసం అంగీకరించు---వైవిధ్యాలను వేడుక చేసుకోవడం
   -అవకాశాలు కలుగజేయి---నియంత్రణలు కాదు, పిల్లల అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకో
   -కలసి నేర్చుకోవడం ప్రతీ ఒక్క విద్యార్థికి లాభదాయకం
   1) వృత్తి విద్యకు అవకాశం
   2) సమ్మిళిత విద్యకు అవకాశం
   3) అనియత విద్యకు అవకాశం
   4) బ్రిడ్జ్ కోర్సుకు అవకాశం

విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం

5. **మోటార్ ఇంజన్‌ను రిపేరు చేయగల వ్యక్తి ఆ సూత్రంపై పనిచేసే ఇతర వాహనాల ఇంజన్లు కూడా రిపేర్ చేయగల్గుతాడు అని తెలియజేసే అభ్యసన సిద్ధాంతం?**
   1) సమరూప మూలకాల సిద్ధాంతం
   2) సామాన్యీకరణ సిద్ధాంతం
   3) సమగ్రాకృతి సిద్ధాంతం
   4) ఆదర్శాల సిద్ధాంతం
6. **విస్మృతికి కారణం కానిది**
   1) అవగాహన చేసుకొని చదవడం
   2) మార్కుల కోసం చదవడం
   3) ఉపాధ్యాయుడు విధించే దండనకు భయపడి చదవడం
   4) అర్థమైనా కాకపోయినా చదవడం
7. **కింది వాటిలో థార్న్‌డైక్ సామీప్యతా/సంసర్గ నియమాన్ని గుర్తించండి**
   1) టైప్ నేర్చుకున్న వ్యక్తి కంప్యూటర్ కీ బోర్డు మీద సులభంగా పనిచేయగల్గడం
   2) మెరుపు అనగానే ఉరుము గుర్తుకు రావడం
   3) జీవశాస్త్రంలో కన్ను అనే పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు భౌతిక శాస్త్రజ్ఞానాన్ని కూడా బోధించి పాఠాన్ని చెప్పడం
   4) ఉపాధ్యాయుడు అన్ని విషయాలను బోధించినప్పటికీ విద్యార్థి కొన్ని విషయాల పట్ల మాత్రమే ఆసక్తి చూపడం
8. **అనుకూల బదలాయింపు వలన------**
   ఎ. నూతన అభ్యసనం సులభతరం అవుతుంది
   బి. తక్కువ సమయంలో నూతన అభ్యసనం జరుగుతుంది
   సి. పునరభ్యసనంను పోలి ఉంటుంది
   సరైన సమాధానాన్ని గుర్తించండి
   1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
   3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి
9. **కింది వాటిలో మూర్తిమత్వ లక్షణం కానిది**
   1) మూర్తిమత్వ వికాసం అనువంశికత, పరిసరాలపై ఆధారపడి ఉంటుంది
   2) మూర్తిమత్వం అనేక లక్షణాల కలయిక కాదు
   3) మూర్తిమత్వంలో స్వీయ చేతనత్వం ముఖ్యమైంది
   4) వ్యక్తి అన్ని లక్షణాంశాల సమగ్రరూపం



10. **కింది వాటిలో అభ్యసన వైకల్యతకు సంబంధించి పఠన వైకల్యానికి సంబంధించింది**
    1) డిస్‌గ్రాఫియా 2) డిస్‌కాల్క్యులియా
    3) డిస్‌ఫేసియా 4) డిస్‌లెక్సియా
11. **కింది వాటిలో ఉదాత్తీకరణానికి సంబంధించిన ఉదాహరణ**
    1) రాముని మీద విపరీతమైన భక్తిభావాలు కలిగిన తులసీదాస్ రామచరిత మానస్‌ను రచించడం
    2) ప్రధానోపాధ్యాయుని మీద కోపాన్ని ఉపాధ్యాయుడు పిల్లల మీద చూపడం
    3) తింటున్న ఆహారం రుచిగా లేనప్పటికీ చాలా రుచికరంగా ఉందని చెప్పడం
    4) పదే పదే పుట్టింటికి వెళ్లే నూతన వధువు
12. **అభిరుచులకు సంబంధించి సరైనది**
    ఎ) అభిరుచులు స్థిరంగా ఉండవు
    బి) వైయక్తిక భేదాలుంటాయి
    సి) వ్యక్తికి ప్రేరణ శక్తిగా పనిచేస్తుంది
    డి) అభిరుచులను మాపనం చేయవచ్చు
    1) ఎ, బి, సి మాత్రమే
    2) బి, సి, డి మాత్రమే
    3) ఎ, బి, డి మాత్రమే 4) ఎ, బి, సి, డి
13. **ఉద్వేగాత్మక ప్రజ్ఞకు సంబంధించి సరైనవి**
    ఎ. ఉద్వేగాత్మక ప్రజ్ఞను సామర్థ్య నమూనా ఆధారంగా తెలిపింది - పీటర్ సలోవే & జాన్ మేయర్
    బి. ఉద్వేగ ప్రజ్ఞను లక్షణ నమూనా ఆధారంగా తెలిపింది- కాన్‌స్టాంటిన్, వాసిలి పెట్రైడ్స్
    సి. ఉద్వేగ ప్రజ్ఞను మిశ్రమ నమూనా ఆధారంగా తెలిపింది - గోల్‌మన్
    1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి
14. **రావెన్స్ ప్రోగ్రెసివ్ మాత్రికల పరీక్షకు సంబంధించి సరైనది**
    1) దీనిని కేవలం నిరక్షరాస్యులకు మాత్రమే వినియోగిస్తారు
    2) దీనిని కేవలం అక్షరాస్యులకు మాత్రమే ఉపయోగిస్తారు
    3) దీనిని అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు ఉపయోగిస్తారు
    4) దీనిని వైయుక్తికంగా మాత్రమే ఉపయోగించగలం
15. **కింది వాటిలో ఒకటి అభ్యసన వైకల్యానికి కారణం**
    1) ప్రజ్ఞాలబ్ధి 70 కంటే తక్కువగా ఉండడం
    2) బోధన సరిగా లేకుండుట
    3) సమస్యలను సాధించడంలో తప్పులు చేయడం
    4) ప్రత్యక్షాత్మక ప్రక్రియ లోపం
16. **వైకల్యాలు ఉన్న పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్పడం వల్ల తరచుగా వచ్చే ఫలితం?**
    1) ప్రత్యేక శిశువుల అవసరాలు తీర్చడం
    2) ప్రధాన ప్రవాహాల్లో అట్టి పిల్లలను చేర్చడం
    3) ప్రధాన ప్రవాహం నుంచి అట్టి పిల్లలను వెలివేయడం
    4) బోధనలో మమేకం కావడం
17. ఎ) విలీన విద్య పరిధి ప్రత్యేక విద్య పరిధికి సమరూపంగా ఉంటుంది.
    బి) ప్రత్యేక విద్య తరగతుల్లోని విద్యార్థులు సాధారణ విద్యార్థుల కంటే ఎక్కువ స్థాయిలో విభేదిస్తారు.
    సి) విలీన విద్యలో సాధారణ తరగతిలో కలపడానికి ఆచరణాత్మకంగా అనువుగా ఉన్నటువంటి స్థాయి వరకు ఉన్న విద్యార్థులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.
    1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
    3) ఎ, సి సరైనవి 4) ఎ, బి, సి సరైనవి
18. **సమ్మిళిత విద్యలో ఉన్న హేతుబద్ధత ఏమిటి?**
    1) సమాజంలో విషమజాతీయం. ఈ సమాజానికి అనుగుణంగా పాఠశాలలు కూడా సమ్మిళిత లక్షణాలతో ఉండాలి.
    2) ప్రతి పిల్లవాడి పనితీరుకు సంబంధించిన నిర్దిష్టాంశాలు ఒకవిధంగా, ప్రామాణికీకృతంగా ఉండాలి.
    3) ప్రత్యేక పిల్లల పట్ల సానుభూతి చూపించాలి. వారిని సదుపాయాలకు అందుబాటులో ఉంచాలి.
    4) ప్రత్యేక పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పడం పెద్ద ఖర్చుతో కూడినది కాదు
19. **కుర్జ్ వీల్ రీడింగ్ మెషిన్?**
    1) ముద్రిత సమాచారాన్ని వాగ్రూపంలోకి మారుస్తుంది
    2) వాగ్రూప సమాచారాన్ని ముద్రిత రూపంలోకి మారుస్తుంది
    3) ముద్రిత సమాచారాన్ని వాగ్రూపంలోకి, వాగ్రూప సమాచారాన్ని ముద్రిత రూపంలోకి మారుస్తుంది
    4) చిత్రాలను పఠించుటకు ఉపయోగిస్తుంది
20. **కార్న్‌హుసర్ అభిప్రాయంలో వైఖరి అంటే?**
    1) ప్రపంచంలోని ఒక వస్తువుని, చిహ్నాన్ని, అంశాన్ని, అనుకూల, ప్రతికూల రీతిలో మూల్యాం కనం చేసే వ్యక్తి మానసిక ధోరణియే వైఖరి
    2) ఒకానొక పరిస్థితి పట్ల వ్యక్తికి ప్రతిస్పందించడానికి ఉండే సంసిద్ధత
    3) ఒక జాతి ఆచారం, సంస్థ పట్ల వ్యక్తి అనుకూలంగా లేదా ప్రతికూలంగా ప్రతిస్పందించే ధోరణి
    4) ఒక వస్తువు లేదా వ్యక్తి పట్ల ప్రతిస్పందించే ప్రత్యేక ప్రవృత్తి లేదా సంసిద్ధత.

దిక్సూచి DIKSUCHI



ఆకిశెట్టి వెంకటస్వామి,
సీనియర్ ఫ్యాకల్టీ

తెలుగు కంటెంట్ & మెథడాలజీ

21. **నీవు బ్రతికి ఉంటే వెయ్యి ఆవులను దానం చేయగలవు. నీ ప్రాణాలు వదులుకుంటావా? అని దిలీప మహారాజును ప్రశ్నించిందెవరు?**
    1) వశిష్ఠుడు 2) ఆవు
    3) దేవతలు 4) సింహం
22. **'అమ్మఒడి' పాఠ్యాంశంలో దైవమ్ము కంటే త్వరపడి అమ్మ ఏమి చూపును అని కవి చెప్పాడు**
    1) అనురాగము 2) వికాసము
    3) ఒరవడి 4) బుద్ధులు
23. **కింది పొడుపునకు విడుపును గుర్తించండి చూస్తే చూపులు, నవ్వితే నవ్వులు, గుద్దితే గుద్దులు**
    1) అద్దం 2) నీరు
    3) కళ్లద్దాలు 4) పైవన్నీ
24. **న్యాసం అంటే అర్థం?**
    1) తీయుట 2) మార్చుట
    3) ఉంచుట 4) ఉంచుకుండుట

సమాధానాలు

1) 4 2) 4 3) 1 4) 2 5) 2 6) 1
7) 2 8) 4 9) 2 10) 4 11) 1 12) 4
13) 4 14) 3 15) 4 16) 1 17) 4
18) 1 19) 1 20) 4 21) 4 22) 3
23) 1 24) 3

ఏపీ గురుకుల పాఠశాలల కామన్ అడ్మిషన్ టెస్ట్

గుంటూరులోని ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ(ఏపీఆర్‌ఈఐఎస్)- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి ఉద్దేశించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏపీఆర్‌ఈఐఎస్ క్యాట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా అయిదో తరగతి ప్రవేశాలు సహా ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ ప్రక్రియ నిర్వహిస్తారు. బాలురకు, బాలికలకు విడివిడిగా జనరల్, మైనారిటీ కేటగిరీల పాఠశాలలు ఉన్నాయి. అయిదో తరగతిలో ప్రతి గురుకుల పాఠశాలలో 80 సీట్లు చొప్పున మొత్తం 3,920 సీట్లు ఉన్నాయి. ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో మొత్తం 575 సీట్లు మిగిలి ఉన్నాయి.

ఏపీఆర్‌ఈఐఎస్ క్యాట్ వివరాలు: పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. మొత్తం 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం రెండు గంటలు. విద్యార్థులు సమాధానాలను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. ప్రశ్న పత్రాన్ని ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఇస్తారు. అయిదో తరగతికి మాత్రం ఉర్దూ, ఇంగ్లీష్ మాధ్యమాల్లో కూడా ఇస్తారు.

- అయిదో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో నాలుగో తరగతి సిలబస్ ఆధారంగా ప్రశ్నలు అడుగుతారు. తెలుగు/ఉర్దూ నుంచి 25, ఇంగ్లీష్ నుంచి 15, మేథ్స్ నుంచి 30, ఈవీఎస్ నుంచి 30 ప్రశ్నలు అడుగుతారు.

గురుకుల పాఠశాలల ప్రత్యేకతలు: ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. బోధన, వసతి ఉచితం. క్రీడలు, వ్యాయామానికి ప్రాధాన్యమిస్తారు. ల్యాబొరేటరీలు, లైబ్రరీలు, ప్లే గ్రౌండ్స్ అందుబాటులో ఉంటాయి. ప్రతి తరగతికి లోకో పేరెంట్‌ను నియమిస్తారు. మేథ్స్ ఒలింపియాడ్, హిందీ ప్రచార సభ, ఎన్‌టీఎస్‌ఈ తదితర పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

అర్హత: అయిదో తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు 2022-23 సంవత్సరంలో మూడో తరగతి, 2023-24 సంవత్సరంలో నాలుగో తరగతి చదివి ఉండాలి. ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో ప్రవేశానికి 2023-24 సంవత్సరంలో అయిదు, ఆరు, ఏడు తరగతులు చదివి ఉండాలి.

- ఆరోతరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో అయిదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. తెలుగు నుంచి 20, ఇంగ్లీష్ నుంచి 20, మేథ్స్ నుంచి 30, ఈవీఎస్ నుంచి 30 ప్రశ్నలు ఇస్తారు.
- ఏడు, ఎనిమిది తరగతుల్లో ప్రవేశానికి ఆరు, ఏడు తరగతుల సిలబస్ ఆధారంగా ప్రశ్నలు ఇస్తారు. తెలుగు, ఇంగ్లీష్, మేథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్‌ల నుంచి ఒక్కోదానిలో 20 ప్రశ్నలు ఇస్తారు.

☆ **దరఖాస్తు ఫీజు:** రూ.100
☆ **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
☆ **ఏపీఆర్‌ఈఐఎస్ క్యాట్ తేదీ:** ఏప్రిల్ 25
☆ **వెబ్‌సైట్:** https://aprs.apcfss.in

ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీలో ప్రవేశానికి నెస్ట్

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైసర్), ముంబైలోని యూనివర్సిటీ ఆఫ్ ముంబై-డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ బేసిక్ సైన్సెస్(యూఎం-డీఏఈ సీఈబీఎస్)లలో ప్రవేశానికి ఉద్దేశించిన నేషనల్ ఎంట్రెన్స్ స్ర్కీనింగ్ టెస్ట్ (నెస్ట్) 2024 నోటిఫికేషన్ వెలువడింది. దీని ద్వారా అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు కల్పిస్తారు. బయాలజీ, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, ఫిజిక్స్ స్పెషలైజేషన్‌లు అందుబాటులో ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి సైన్స్/మేథ్స్ గ్రూప్‌తో ఇంటర్/పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ప్రథమ శ్రేణి మార్కులు తప్పనిసరి. 2022, 2023 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైనవారు; ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు అప్లయ్ చేసుకోవచ్చు. వయోపరిమితి నిబంధనలు లేవు.

నెస్ట్ వివరాలు: ఇది ఆన్‌లైన్/కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే ఇస్తారు. ఇందులో బయాలజీ, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, ఫిజిక్స్ అనే నాలుగు సెక్షన్‌లు ఉంటాయి. ఒక్కో సెక్షన్ 60 మార్కులకు ఉంటుంది. ప్రతి సెక్షన్‌లో 20 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు 3 మార్కులు నిర్దేశించారు. సమాధానం తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడున్నర గంటలు. ప్రశ్నపత్రాన్ని ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో ఇస్తారు.

బెస్ట్ స్కోర్ వచ్చిన మూడు సెక్షన్‌లను పరిగణనలోకి తీసుకొని సెక్షన్‌వారీ మెరిట్ లిస్ట్ రూపొందిస్తారు. నైసర్, సీఈబీఎస్ విడివిడిగా మెరిట్ లిస్ట్‌లు రూపొందిస్తాయి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **నెస్ట్ 2024 తేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** www.nestexam.in, www.niser.ac.in, www.cbs.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/H6rw75Uలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి



ఉత్తరాంధ్ర నేపథ్యంలో రామ్‌చరణ్, జాన్వీ కపూర్ భారీ చిత్రం

మెగాస్టార్ చిరంజీవి, శ్రీదేవి జంటగా దాదాపు 35 ఏళ్ల క్రితం వచ్చిన 'జగదేకవీరుడు- అతిలోకసుందరి' చిత్రానికి సీక్వెల్ తీయాలని, అందులో వారిద్దరి నటవారసులు రామ్‌చరణ్, జాన్వీ కపూర్ నటించాలన్నది ఎందరో అభిమానుల కల. అయితే ఆ సినిమాకు సీక్వెల్‌గా కాదుకానీ మరో రూపంలో వారి కోరిక నెరవేరుతోంది. రామ్‌చరణ్, జాన్వీ కపూర్ తొలిసారిగా కలసి నటించే చిత్రం షూటింగ్ బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. 'ఉప్పెన' చిత్రంతో విజయాన్ని అందుకున్న బుచ్చిబాబు సానా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థల సమర్పణలో వెంకట సతీశ్ కిలారు ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్, జాన్వీపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు బోనీ కపూర్ కెమెరా స్విచ్ఆన్ చేయగా, మెగాస్టార్ చిరంజీవి క్లాప్ ఇచ్చారు. దర్శకుడు శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ స్క్రిప్ట్ అందుకొంది. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ 'సుకుమార్‌గారి దగ్గర 'రంగస్థలం' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. ఆ చిత్రహీరో రామ్‌చరణ్‌గారు నా మీద నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. నా రెండో సినిమాకే రెహమాన్‌గారు సంగీతం అందించడం ఆనందంగా ఉంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో జరిగే రూరల్, రా, రస్టిక్ ఎమోషనల్ జర్నీ ఈ సినిమా' అని చెప్పారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ 'బుచ్చిబాబుకి సినిమా అంటే పిచ్చి. 'రంగస్థలం' నేరేషన్‌ను సుకుమార్‌గారు నాకు నలభై నిముషాలే ఇచ్చారు. అయితే అక్కడి నుంచి ప్రతి రోజూ రెండేసి గంటలు నేరేషన్ ఇచ్చింది మాత్రం బుచ్చిబాబే. సుకుమార్‌గారి దగ్గర ఉన్న టీమ్‌లో ఆయన బెస్ట్. నా కెరీర్‌లో ఇంత త్వరగా రెహమాన్‌గారితో కలసి పని చేస్తానని అనుకోలేదు. కచ్చితంగా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామనే నమ్మకం ఉంది' అన్నారు. తను అభిమానించే, ప్రేమించే ప్రముఖులందరూ ఇక్కడ ఉన్నందుకు జాన్వీ కపూర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రానికి పాటలు: చంద్రబోస్, అనంత శ్రీరామ్, బాలాజీ, సంగీతం: ఎ.ఆర్. రెహమాన్, ఫొటోగ్రఫీ: రత్నవేలు

యాగంటిలో శ్రీవల్లి





నటి రష్మికా మందన్నా ప్రస్తుతం పుష్ప-2లో నటిస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాగంటిలో జరుగుతోంది. బుధవారం ఈ చిత్రం షూటింగ్ గురించి రష్మికా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తెలిపారు. "ఈ గుడి ఎంతో పురాతనమైనది. ఈ రోజు షూటింగ్ అద్భుతంగా సాగింది. ఈ ప్రదేశం..ఇక్కడి ప్రజలు..వారి ఆదరాభిమానాలు మరిచిపోలేని విధంగా ఉన్నాయి. ఈ గుడిలో సమయం గడపటం ఎంతో ప్రశాంతతను, సంతోషాన్ని ఇచ్చింది" అని పోస్ట్ చేశారు. మరోవైపు ఈ చిత్రం షూటింగ్ నుంచి లీకైన రష్మికా ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇళయరాజా భక్తుడిని



'ఇసైజ్ఞాని' ఇళయరాజాకు తను పరమభక్తుడనని తమిళ హీరో ధనుష్ అన్నారు. ఇళయరాజా జీవిత చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకుంటున్న చిత్రంలో ఆయన హీరో. అరుణ్ మాదేశ్వరన్ దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ బుధవారం చెన్నైలో మొదలైంది. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో విశ్వనటుడు కమల్‌హాసన్ పాల్గొని మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ చిత్రం కేవలం ఐదు భాషల్లోనే కాకుండా, భారతదేశంలోని భాషలన్నింటిలో విడుదలకావాలి. ఇది ఇళయరాజా స్టోరీ కాదు.. 'భారతరత్న' జీవిత కథ. ఈ పాత్రకు ధనుష్ న్యాయం చేస్తారని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. చిత్ర కథానాయకుడు ధనుష్ మాట్లాడుతూ 'చిత్రపరిశ్రమలో సూపర్‌స్టార్ రజినీకాంత్, ఇళయరాజా అంటే నాకు అమితమైన అభిమానం. వాళ్లిద్దరి బయోపిక్స్‌లో నటించాలన్నది నా లక్ష్యం. వాటిల్లో ఒకటి నెరవేరింది. ఇళయరాజాకు నేనొక భక్తుడిని. నటనలో ఆయన సంగీతమే నాకు గురువు.' అన్నారు. ఈ సినిమాను కనెక్ట్ మీడియా, పీకే ప్రైమ్ ప్రొడక్షన్, మెర్క్యూరి మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

- చెన్నై (ఆంధ్రజ్యోతి)

ఆ నమ్మకం నిజమైంది



'చాలా కొత్త అంశంతో, ఇంతవరకూ ఎవరూ టచ్ చేయని పాయింట్‌తో 'ఓం భీమ్ బుష్' చిత్రం రూపొందించా. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినప్పుడు ఒకటే జానర్‌కి ఫిక్స్ అవుతాం. అలా కాకుండా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తూ కంప్లీట్ ఎంటర్‌టైనింగ్‌గా చిత్రం ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపూ ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు హీరో శ్రీవిష్ణు. ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణతో కలసి ఆయన నటించిన 'ఓం భీమ్ బుష్' చిత్రం ఈ నెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మీడియాతో చిత్ర విశేషాలు పంచుకున్నారు.

- ఈ సినిమాకు రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. అయితే నేను మొదటి నుంచి 'ఓం భీమ్ బుష్' చిత్రానికి ఓటు వేశాను. చాలా క్యాచీ టైటిల్ ఇది. నిర్మాత వంశీగారు ఫస్ట్ కట్ చూసి ఈ టైటిల్‌కే ఫిక్స్ అవుదాం.. అన్నారు. ఆ టైటిల్‌కు మంచి రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది. సినిమాలో మిస్టరీ, థ్రిల్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. నేను, ప్రియదర్శి రాహుల్ మంచి స్నేహితులం. రెగ్యులర్‌గా కలుస్తుంటాం. అందుకే ఆడుతూ పాడుతూ సినిమా పూర్తి చేశాం.
- ప్రేక్షకులు కూడా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మరో అంశం కూడా బాగుందని అంటారు. అదేమిటో సినిమా చూశాక తెలుస్తుంది.
- నిర్మాత పెట్టిన పెట్టుబడి తిరిగి రావాలన్నదే ఎప్పుడూ నా ఆలోచన. ఈ సినిమా మీద పెట్టిన పెట్టుబడికి మూడు, నాలుగు రెట్లు లాభం రావడం చాలా తృప్తినిచ్చింది. 'సామజవరగమన' చిత్ర విజయం, ఈ సినిమా టీజర్, ట్రైలర్, యూవీ బేనర్ ఈ సినిమాకు బాగా హెల్ప్ అయ్యాయి. మంచి బేనర్‌లో సినిమాలు చేయడం వల్ల అన్ని విషయాల్లో వారే కేర్ తీసుకుంటారు కనుక నా ఒత్తిడి తగ్గింది.
- దర్శకుడు శ్రీహర్ష చెప్పిన కథకు కొంచెం కలర్‌ఫుల్‌గా వెళితే బావుంటుందనిపించింది. డివోపీ రాజ్ తోటతో ఆరు సినిమాలు చేశాను. వాళ్లిద్దరికీ మంచి సింక్ ఉంది.



రెమ్యూనరేషన్ రెట్టింపు?

'డాన్ 3' చిత్రంలో రణ్‌వీర్‌సింగ్ సరసన కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు బాలీవుడ్‌లో బాగా డిమాండ్ ఉన్న కథానాయికల్లో ఆమె ఒకరు. ఈ సినిమా కోసం కియారా ఏకంగా రూ. 13 కోట్లు పారితోషికంగా తీసుకుంటున్నట్లు బీ టౌన్ టాక్. ఇప్పటివరకూ కియారా అందుకున్న అత్యధిక పారితోషికం కూడా ఇదేనట. అంతేకాదు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రంలోనూ ఆమె కథానాయికగా నటిస్తున్నారు. అయితే ఆ సినిమాకు మాత్రం ఆమె రూ. 6 కోట్లు తీసుకుంటున్నారట. ఆ చొప్పున 'డాన్ 3'కు ఆమె రెట్టింపు పారితోషికం అందుకుంటున్నట్లే లెక్క. ఈ చిత్రంలో ఇప్పటివరకూ కనిపించని కొత్త తరహా పాత్రలో కనిపించబోతున్నట్లు కియారా గతంలో చెప్పారు.

మంచి సబ్జెక్ట్‌తో...



అరుణ్ ఆదిత్య, అప్సర రాణి హీరోహీరోయిన్లుగా ఓ నూతన చిత్రం తెరకెక్కుతోంది. కృష్ణబాబు దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ నటి లక్ష్మీ , బేబీ వినూత, ఉదయ్ భాను కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై నల్లా శ్రీదేవి నిర్మిస్తున్నారు. బుధవారం ఈ చిత్రాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ వి. సముద్ర తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ "మంచి సబ్జెక్ట్‌తో తెరకెకుతున్న ఈ చిత్రం షూటింగ్‌ను త్వరలోనే పూర్తి చేసి మీ ముందుకు తెస్తాం. ఈ చిత్రం మీ అందరినీ తప్పక అలరిస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ చిత్రానికి డీఓపీ: ఆర్ భాస్కర్, సంగీతం: యం.యం శ్రీలేఖ, సహ నిర్మాత: చైతన్య కిరణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: వెంకటేష్, ఖుషి

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/PwKyTMk లో చదవండి.

క్రిస్పీ సస్పెన్స్ థ్రిల్లర్‌గా...



యస్వంత్, సాయితేజ, అరుషి, నిఖిల హీరోహీరోయిన్లుగా ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఊర శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కారుణ్య శ్రేయాన్స్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పోతురాజు నర్సింహారావు, కందిమల్ల సాయితేజ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ చిత్రాన్ని ప్రారంభించారు. కంది రామచంద్రారెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ కొట్టారు, రచయిత బిక్కి కృష్ణ స్విచ్ ఆన్ చేశారు. నిర్మాత పోతురాజు నర్సింహారావు మాట్లాడుతూ "కొత్త తరం నటులను ప్రోత్సహించండి" అని కోరారు. డైరెక్టర్ ఊర శ్రీనివాస్ మాట్లాడుతూ "క్రిస్పీ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం" అని అన్నారు. హీరోహీరోయిన్లు మాట్లాడుతూ "ఇది యువతరాన్ని విశేషంగా ఆకట్టుకుంటుంది" అని చెప్పారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు

- కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలి
- రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి20: ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం కూటమిగా ఏర్పడి కృషి చేస్తున్నామే తప్పా ఎవరి సొంత ప్రయోజనాల కోసం కాదని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాగళం సభకు వచ్చిన జనసందోహాన్ని చూస్తే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. సభలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. మోదీ మాట్లాడే సమయంలోనే పోలీసులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. దానిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ పార్టీ కార్యకర్తల్లా పోలీసులు పనిచెయ్యటం మానుకోవాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. 55 రోజుల్లో కూటమి ప్రభుత్వం రానుందని అధికారులు, పోలీసులు గుర్తుపెట్టుకోవాలన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని జగన్ అండ్ కో దోచుకుతిన్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి సొంత చెల్లిని, తల్లికి, గొడ్డలి పోటుకు గురైన బాబాయి కూతురుకు న్యాయం చెయ్యలేనివాడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడంటూ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం ఆయన కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రైతు రాష్ట్రకార్యదర్శి శివరామకృష్ణ, టీడీపీ నిజాంపట్నం మండల అధ్యక్షుడు ఓ.వెంకట్‌యాదవ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పార్టీ సమావేశానికి హాజరైన వీఆర్ఏ సస్పెన్షన్

యడ్లపాడు, మార్చి 20: రాజకీయపార్టీ సమావేశానికి హాజరైన వీఆర్ఏపై వేటుపడింది. నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు ఈ నెల 18వ తేదీ రాత్రి మైదవోలులో గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు(వీఆర్ఏ) అంబటి నాగేశ్వరరావు కూడా పాల్గొన్నాడు. రాజకీయపార్టీ సమావేశానికి వీఆర్ఏ హాజరయ్యాడన్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ షేక్ అఫ్రఫున్నీసా మంగళవారం షోకాజ్ నోటీసు జారీచేశారు. అంతేగాకుండా కలెక్టర్ లోతేటి శివశంకర్ దృష్టికి తీసుకెళ్ళారు. కలెక్టర్ ఆదేశాలతో వీఆర్ఏను బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రేపల్లె, మార్చి 20: నిజాంపట్నం మండలం అదవల గ్రామంలో మడ అడవుల్లో బుధవారం సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశామని నగరం మండలం సెబ్ సీఐ ఆర్‌యూవీఎస్ ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శేషమ్మ, సిబ్బంది సుందరయ్య, శివప్రసాద్, గోపీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు చేయూతనిస్తా..

- మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తెస్తా
- చేనేత సొసైటీల ప్రతినిధులతో నారా లోకేశ్



లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత సొసైటీల ప్రతినిధులు

మంగళగిరి, మార్చి 20: మంగళగిరి చేనేతకు పూర్వ వైభవం తీసుకువస్తామని యువనేత నారా లోకేశ్ అన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం ఉదయం తనను అభినందించేందుకు వచ్చిన మంగళగిరి చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్ఠిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ప్రస్తుతం చేనేతరంగం ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఈ రంగానికి పూర్తిస్థాయి చేయూతనందించి కొత్త జవసత్వాలను ఇస్తామని అన్నారు. గత ఎన్నికల్లో తాను ఓటమి చెందినప్పటికీ మంగళగిరి చేనేత రంగం అభివృద్ధికి ప్రణాళికలను మాత్రం వేస్తూనే ఉన్నామన్నారు. అందులో భాగంగానే మంగళగిరిలో వీవర్స్‌శాలను ఏర్పాటుచేసి నేతన్నలకు ఉపాధి కల్పించామన్నారు. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ సరికొత్త డిజైన్‌ల రూపకల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించడంతోపాటు అధునాతన మగ్గాలను తెప్పించి మార్కెటింగ్ సదుపాయాలను మరింత పెంచుతామని హామీనిచ్చారు. కేంద్రంతో మాట్లాడి చేనేతరంగంపై జీఎస్టీ లేకుండా చూస్తామన్నారు. కేవలం ఆప్కోపైనే ఆధారపడకుండా చేనేతలను ప్రైవేటు కంపెనీలతో కూడ అనుసంధానించి అవకాశాలను మరింత విస్తృతపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేనేత కార్మికులకు నైపుణ్యశిక్షణను ఇప్పించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో మంగళగిరి చేనేత నిలదొక్కుకునేలా చేస్తామని నారా లోకేశ్ హామీ నిచ్చారు.

అభివృద్ధిలో వ్యాపారులదే కీలకపాత్ర...

రాష్ట్రాభివృద్ధి.. ఉద్యోగాల కల్పనలో వ్యాపారులదే కీలకపాత్రయని నారా లోకేశ్ అన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం ఉదయం ఆయన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి వ్యాపారులకు అండదండగా నిలుస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో ఓటమి చెందినా బాధపడకుండా ప్రజలకు సేవ చేయాలనే కసి, పట్టుదలతో మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలను అందిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందేనన్నారు. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా...సొంత ఊరిలా భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాను. మంగళగిరి ప్రజలకు శక్తివంచన లేకుండా సేవ చేస్తానని లోకేశ్ హామీనిచ్చారు. కాగా, వ్యాపారులు కూడ తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. చెత్తపన్ను చెల్లించకుంటే చెత్తను మునిసిపల్ సిబ్బంది తీసుకెళ్లడం లేదని, హోటళ్లనుంచి నెలకు రూ. మూడువేల వంతున చెత్తపన్నును వసూలు చేస్తున్నారని, దూర ప్రాంతాల నుంచి వచ్చే సరుకు రవాణా వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారంటూ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యాపారస్తులపై ఈపన్నుల భారాన్ని తగ్గించేవిధంగా చర్యలు చేపట్టి ఆదుకుంటానని నారా లోకేశ్ వారికి హామీలనిచ్చారు.





మంగళగిరి వ్యాపారులతో మాట్లాడుతున్న అసెంబ్లీ టీడీపి అభ్యర్థి నారా లోకేశ్, వేదికపై గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తులు

- జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్
- కొల్లిపర మండల నేతలతో ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

కొల్లిపర, మార్చి 20: రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులు పెట్టుకుని పోటీ చేయాల్సి వస్తుందని జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, కొల్లిపర, తూములూరు గ్రామాల్లో పర్యటించి టీడీపీ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిందని తిరిగి రాష్ట్రానికి వెలుగులతో నిండాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను స్పీకర్‌గా పనిచేసిన కాలంలో పల్లెల్లో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి అధికారులను రప్పించి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడిందని మరలా పొత్తులతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను, దుర్మార్గాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకెళ్ళి వివరించాలన్నారు. రూ.35 కోట్లతో నాడు రక్షిత మంచి పథకాన్ని తీసువచ్చి మండలంలోని అన్ని గ్రామాలకు మంచి నీటి కొరత లేకుండా చేసినట్లు తెలిపారు. అమరావతి రాజధాని అని చెప్పి అభివృద్ధి చేసుకుంటున్న సమయంలో దానిని విధ్వంసం చేసి ఏ విధంగా నష్ట పరిచారో అందరికి తెలిసిన విషయమేనన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రశేఖర్ సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని అటువంటి వ్యక్తులను మంచి మెజార్టీతో గెలిపించాలని చెబుతూ టీడీపీ, జనసేన, ఉమ్మడి అభ్యర్థిగా తనను కూడా తెనాలి నియోజకవర్గం నుంచి గెలిపించాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు, టీడీపీ తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు ఘట్టమనేని రామకృష్ణ ,టీడీపీ, జనసేన నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు కిశోర్‌రెడ్డి, భీమవరపు లంకకోటిరెడ్డి పాల్గొన్నారు.



తన అచుచరులతో కలసి వస్తున్న వరికూటి అశోక్‌బాబు

భట్టిప్రోలు ఆంధ్రజ్యోతి విలేఖరిపై

వైసీపీ గూండాల దౌర్జన్యం

భట్టిప్రోలు, మార్చి 20 : 'నువ్వు ఎవడైతే నాకేంటి... మా అయ్యగారిని ప్రశ్నిస్తావా.. నీ సంగతి తేలుస్తాం...' అంటూ వేమూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అనుచరులు భట్టిప్రోలు మండల ఆంధ్రజ్యోతి విలేకరిపై బెదిరింపులకు పాల్పడిన సంఘటన ఇది. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు ఆంధ్రజ్యోతి విలేకరిపై వైసీపీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ సంఘటన బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. మండలంలోని ఇసుక రీచ్‌ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా లారీలు, ట్రాక్టర్ల ద్వారా యథేశ్చగా ఇసుకను అధికార పార్టీ నాయకులు తరలిస్తున్నారు. ఈ విషయం గ్రహించిన అధికారులు మండలంలోని జువ్వలపాలెం రేవు నుండి ఇసుకను తరలిస్తున్న వైసీపీ నాయకులకు సంబంధించిన 2 ట్రాక్టర్లను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్లను విడుదల చేయకపోవడంతో బుధవారం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు ట్రాక్టర్లను వదిలిపెట్టాలంటూ స్వయంగా స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి కోరడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఆంధ్రజ్యోతి విలేకరి కార్యాలయంకు చేరుకుని ఫోటోలు తీస్తుండగా అశోక్‌బాబు అనుచరులు నీవు మా సార్ ఫోటోలు తీస్తావా అంటూ విలేఖరిపై దాష్టీకానికి పాల్పడ్డారు. దుందుడుకు చర్యలు అసభ్యపదజాలతో విలేఖరి సెల్‌ఫోన్‌ను లాక్కొనుకు యత్నించారు. ఈ తరుణంలో ఇక్కడకు ఇందుకు వచ్చావని ప్రశ్నించడంతో తహసీల్దార్ కార్యాలయం కాబట్టి వచ్చానని అనడంతో సదరు విలేఖరని ప్రక్కకు నెట్టడం జరిగింది. స్థానిక వైసీకీ నాయకులు అక్కడకు వచ్చి అనుచరులకు సర్ది చెప్పి ఆంధ్రజ్యోతి విలేఖరిని బయటకు పంపించి వేశారు. బయట వేచి ఉన్న ఆంధ్రజ్యోతి విలేకరి ఈ విషయమై అశోక్‌బాబును ప్రశ్నించగా నీ ఇష్టం వచ్చింది రాసుకో అంటూ ఒక రకంగా గంభీరంగా ఒక రకంగా దీమాను మరో రకంగా భయపెడుతున్నట్లుగా సమాధానం ఇచ్చారు.

చంపేస్తామని బెదిరిస్తున్నారు..

- వైసీపీ నేతలు దాడి చేశారంటూ ఫిర్యాదు

రేపల్లె, మార్చి 20: టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాననే అక్కసుతో తనపై వైసీపీ నేతలు దాడి చేశారని నిజాంపట్నంకు చెందిన కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.ఉదయం ఇంటికి వచ్చిన మోపిదేవి మార్కండేయులు, కొపనాతి శ్రీను, పెద పోతురాజు, రేవు ఏడుకొండలు, టీడీపీలో తిరిగితే ఉపేక్షించేది లేదని నీ పద్ధతి మార్చుకోవాలంటూ బెదిరించారని శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం 4.30 సమయంలో బజారుకు వస్తే పార్టీలో తిరగవద్దంటూ నీకు చెప్పినా నామాటలు లెక్కచెయ్యవేంట్రా అంటూ పీతా మదులారయ్య, ఎస్.నాగబాబు, కన్నా అంకరాజు, బొమ్మిడి శివాజీ, తదితరులు తమపై తిరగబడి ఇష్టానుసారంగా బూతులు తిట్టి విచక్షణా రహితంగా కొట్టి గాయపరిచారని అన్నారు. నిజాంపట్నంలో ఉంటే చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో స్థానికంగా ఉన్న టీడీపీ నాయకులను తీసుకుని రాత్రి 8గంటల సమయంలో రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ వద్దకు వచ్చి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు.

వైసీపీ నేతపై పోలీసులకు ఫిర్యాదు

సత్తెనపల్లి మార్చి20: టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను మండలంలోని కొమెరపూడికి చెందిన వైసీపీ నేత కళ్ళం విజయభాస్కరరెడ్డి అసభ్యకరంగా దూషించారని తెలుగు మహిళా పట్టణ అధ్యక్షురాలు యెలినేడి లక్ష్మీతులసి ఆరోపిస్తూ అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం జగన్, మంత్రి అంబటి గురించి నోరు జారితే నాలుక కోస్తానంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారని, దీనిపై విచారించి విజయ భాస్కరరెడ్డిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాత్రి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లక్ష్మీతులసి ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ రహదారిపై చెక్ పోస్టులు

చిలకలూరిపేట, మార్చి 20: జాతీయ రహదారిపై చిలకలూరిపేట గుంటూరు మధ్య రెండు చోట్ల పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఈ చెక్‌పోస్టుల వద్ద పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహిస్తారు. కాటూరి మెడికల్ కళాశాలకు దగ్గరలో, యడ్లపాడు సమీపంలో ఎస్‌ఎస్‌ఎల్ మిల్లు వద్ద ఈ చెక్‌పోస్ట్ లను ఏర్పాటు చేశారు. బుధవారం కోండ్రుపాడు వద్ద పలు వాహనాలను ఆపి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎన్నికలకు సంబంధించి నగదు, మద్యం తరలింపుపై నిఘా వేసేందుకు ఈ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది.

రామాంజనేయులుపై వైసీపీ దాడి హేయం

- పొన్నూరు టీడీపీ అభ్యర్థి నరేంద్ర కుమార్



పొన్నూరుటౌన్, మార్చి20: ప్రతిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బూర్ల రామాంజనేయులపై వైసీపీ గుండాలు దాడి చేయటం హేయమైన చర్య అన్ని పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బుధవారం అన్నారు. వైసీపీ కార్యాలయంలో వలంటీర్లతో సమావేశాన్ని బట్టబయలు చేసిన రామాంజనేయులు వాహనంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ దాడి వైసీపీ నేతల పతనానికి నిదర్శం అన్నారు. అరాచకాలు, అన్యాయాన్ని ప్రశ్నిస్తే దాడులుకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. పోలీసుల సమక్షంలోనే అల్లరి మూకలు గుండాల్లా దాడులకు పాల్పడుతున్నారన్ని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థులు వలంటీర్లను ఉపయోగించుకొని దొడ్డిదారిన ఎన్నికల్లో గెలవాలన్ని చూస్తున్నారన్ని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారన్ని హెచ్చరించారు. దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని నరంద్ర కుమార్ డిమాండ్ చేశారు.



గుంటుపల్లి మృతదేహానికి నివాళులర్పిస్తున్న పుల్లారావు, శ్రావణ్‌కుమార్‌లు

గుంటుపల్లి మృతి పార్టీకి తీరని లోటు

- నివాళులర్పించిన ప్రత్తిపాటి, శ్రావణ్‌కుమార్

దాచేపల్లి, మార్చి 20: టీడీపీ జాతీయ క్రమశిక్షణా కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్‌గా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన గుంటుపల్లి నాగేశ్వరరావు మృతదేహానికి చిలకలూరిపేట, తాడికొండ టీడీపీ అభ్యర్థులు ప్రత్తిపాటి పుల్లారావు, తెనాలి శ్రావణ్‌కుమార్‌లు నివాళులర్పించారు. బుధవారం దాచేపల్లిలోని ఆయన స్వగృహంలో గుంటుపల్లి మృతదేహానికి నివాళులర్పించి, ఆయన భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. పుల్లారావు, శ్రావణ్‌కుమార్‌లు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం గుంటుపల్లి రాజీలేని పోరాటం చేశారన్నారు. గుంటుపల్లి కుటుంబాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేశ్‌లు అన్నివిధాల ఆదుకుంటారన్నారు. కార్యక్రమంలో చిట్టాబత్తిని చిట్టిబాబు, తుపాకుల అప్పారావు, షేక్ కరీముల్లా, అక్కినపల్లి బాలయ్య, పగడాల భాస్కరరావు, నర్రా పుల్లయ్య, రుద్రాల అచ్చారావు, తవ్వా శ్రీనివాసరావు, వేముల కృష్ణ, బత్తుల రాంబాబు, తదితరులు నివాళులర్పించారు.

పుదుచ్చేరి వరకు ఎక్స్‌ప్రెస్ రైళ్ల పొడిగింపు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ-చెంగల్పట్టు-కాచిగూడ రైళ్లు (17652-17651), కాకినాడపోర్టు- చెంగల్పట్టు- కాకినాడపోర్టు నుంచి వారంలో మూడు రోజులు పుదుచ్చేరి వరకు పొడిగించనున్నట్టు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. కాచిగూడ-చెంగల్పట్టు రైలు జూలై 8నుంచి సోమ, మంగళ, శుక్ర, శనివారాల్లో, కాచిగూడ- పాండిచేరి రైలు జూలై 10నుంచి ఆది, బుధ, గురువారాల్లో నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. జూలై 9 నుంచి చెంగల్పట్టు-కాచిగూడ రైలు మంగళ, బుధ, శని, ఆదివారాల్లో నడుస్తుందని, జూలై 8 నుంచి పాండిచేరి-కాచిగూడ రైలు సోమ, గురు, శుక్రవారాల్లో నడవనున్నట్టు తెలిపారు.

కదిలే రైలు ఎక్కుట, దిగుట నేరం

- స్టేషన్‌లలో రైల్వే ట్రాక్‌లను ఎట్టి పరిస్థితుల్లో దాటొద్దు
- దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్

గుంటూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కదులుతున్న రైళ్లలోకి ఎక్కడం, వాటిల్లో నుంచి కిందికి దిగడం చేయరాదని, ఇది చట్టరీత్యా నేరం కిందకు వస్తుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కదిలే రైలు ఎక్కటం, దిగటం వలన ప్రయాణీకులకు ప్రాణహాని ఉంటుంద న్నారు. అంతేకాకుండా రైలు సేవలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. అలానే రైల్వేట్రాక్‌లను ఒక వైపు నుంచి మరో వైపునకు దాటడానికి వీల్లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణీకులు, ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. రైలు ప్లాట్‌ఫాం నుంచి బయలు దేరే సమయంలో, చేరుకునే సమయంలో అందులోకి ఎక్కే, దిగే ప్రయత్నం చేయరాదు. రైళ్లు ఎక్కేటప్పుడు ప్లాట్‌ఫారమ్ ఉపయో గించాలి. నిషేదిత ప్రాంతం నుంచి రైలులోనికి ప్రవేశించ రాదని స్పష్టంచేశారు. రైల్వే స్టేషన్‌లలో, మరెక్కడైనా రైల్వే ట్రాక్‌లను దాటడానికి ప్రయత్నించకండి. దీనికి బదులుగా రైల్వే ట్రాక్‌ల మీదుగా వెళ్లడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, రోడ్ ఓవర్, అండర్ బ్రిడ్జ్‌లు, రైల్ క్రాసింగ్‌లు మొదలైన వాటిని విని యోగించాలని సూచించారు. రైల్వేట్రాక్‌ల దగ్గర నడుస్తున్నప్పుడు, రైళ్లు ఎక్కేటప్పుడు, దిగుతున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించవద్దన్నారు. రైల్వే ట్రాక్‌ల పరిసరాల్లో గుమ్మికూడడం/ట్రాక్ దగ్గర ఏలాంటి కార్యకలాపాలలో పాల్గొనకూడదన్నారు. రైల్వే ట్రాక్‌ల పరిసర ప్రాంతాలలో సెల్ఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవడంవంటి చర్యలు నిషేదమన్నారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడితే ఆరు నెలల వరకు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమాన విధించే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ తెలిపారు.



బిల్డ్ అమరావతి అంటూ మందడం శిబిరంలో నినాదాలు చేస్తున్నరైతులు

దగాకోరు పాలకులను చిత్తుగా ఓడించండి

- రాజధాని అమరావతి ప్రాంత రైతులు పిలుపు
- 1555వ రోజుకు చేరుకున్న ఆందోళనలు

తుళ్లూరు , మార్చి 20: అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ఉంటుందని గత ఎన్నికల సందర్భంలో హామీనిచ్చి, అధికారం చేపట్టాక మూడు రాజధానులంటూ ప్రజలను, రాజధానికి భూములిచ్చిన రైతులను వంచించిన వైసీపీ దగాకోరు పాలకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని రాజధాని అమరావతి ప్రాంత రైతులు పిలుపు నిచ్చారు. అభివృద్ధి చేయటం చేతకాని వారికి పదవులు అనుభవించే అర్హతలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు బుధవారం నాటికి 1555వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అమరావతి నిర్మాణాన్ని కొనసాగించాలన్నారు. నూతన పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన జరిగి నిరుద్యోగ సమస్య కొంతమేర తీరేదని అన్నారు. సీఎం జగన్‌రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధిని విస్మరించి, కేవలం ఓటు బ్యాంకు పథకాల అమలుకు ప్రజాధనాన్ని దోచిపెట్టాడని దుయ్యబట్టారు. హైకోర్టు తీర్పు మేరకు అమరావతి అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని గ్రామాలలో మూడు రాజధానులకు వ్యతిరేకంగా రైతుల ఆందోళనలు కొనసాగాయి.

నీటికుంటలో పడి విద్యార్థి మృతి



అభిషేక్ (ఫైల్‌ఫోటో)

అమరావతి, మార్చి20: అమరావతి మండలం వైకుంఠపురం గ్రామంలో పుష్కరఘాట్ సమీపంలో కృష్ణానదిలోని నీటిగుంతలో జారిపడి అభిషేక్ (15) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. తాడికొండ మండలం మోతడక గ్రామంలోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అభిషేక్, ఉంగుటూరుకి చెందిన నేలటూరి శ్రీకాంత్, మోతడకకు చెందిన షేక్ ఫిరోజ్‌లు బుధవారం 10వ తరగతి పరీక్ష రాసి ఇంటికి వెళ్లారు. అనంతరం భోజనం చేసి సరదాగా వైకుంఠపురం వచ్చారు. వీరితో పాటుపాటు ఉంగుటూరుకు చెందిన రాజు అనే యువకుడు ఉన్నాడు. నలుగురు కృష్ణానది వద్దకు వెళ్లి నీటి ప్రవాహం లేకపోవడం సమీపంలో ఓ నీటిగుంట వద్ద ఉన్న పడవను ముందుకు లాక్కుని వచ్చి దానిపై కూర్చుని సరదాగా పడవను ఊపుతూ ఉన్నారు. ఇంతలో ఫిరోజ్ అనే విద్యార్థి పడవపై నుంచి నీటిలోకి జారడంతో ఒడ్డున ఉన్న అభిషేక్ అతనిని చేయిపట్టుకుని బయటకు లాగాడు. ఆ క్రమంలో అభిషేక్ నీటిలోకి జారి గల్లంత య్యాడు. సమీపంలో చేపలు పట్టుకునే వ్యక్తి వచ్చి చేపల వలవేసి వెతకగా అభిషేక్ మృతదేహం బయటకు వచ్చింది. సీఐ బ్రహ్మం, వీఆర్‌వో వెంకటకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, అమరా వతిలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

1,15,271 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,05,862 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,15,271 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 79,311 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	19500
నెంబరు. 5	11000	16000
273	10000	17000
341	9000	19000
4884	10000	16000
సూపర్ 10	12000	15000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	9000	19000
దేవనూరు డీలక్స్	9000	16000
తెల్లకాయలు	5000	12000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00



బాపట్ల మండలం బేతపూడి గ్రామ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైసీపీ శ్రేణులకు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

టీడీపీలో చేరిన రెడ్డి సామాజికవర్గ వైసీపీ నాయకులు

బాపట్ల, మార్చి 20 : నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సేవా కార్యక్రమాలపై ఆకర్షితులవుతున్న వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారు. బుధవారం బాపట్ల మండలం బేతపూడి గ్రామంలోని రెడ్డి సామాజికవర్గానికి చెందిన 20మంది వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి నరేంద్రవర్మ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రతిఒక్కరు సైనికుడి వలే పనిచేసి బాపట్లలో తెలుగుదేశం బావుటా ఎగురవేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు కోట గాంధీరెడ్డి, నాయుడు సాహేబ్ రెడ్డి, నాయుడు అర్జునరెడ్డి,కుంచాల సుబ్బారెడ్డి, నాయుడు పానకాలరెడ్డి, భోగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయుడు శ్రీనివాసరెడ్డి, కోట సురేష్, ఆసోది పోతురాజురెడ్డి, దొంతిన చినపోతురెడ్డి, కోట బుడేసాహేబ్‌రెడ్డి, దొంతిన యుగంధర్‌రెడ్డి, కోట రాంబాబు రెడ్డి, కోట రవీంద్రరెడ్డి, దొంతిన రాజేందర్‌రెడ్డి, కోట లక్ష్మారెడ్డి, కోట శ్రీనివాసరెడ్డి, కోట రత్నారెడ్డి, కోట ఈదులరెడ్డి, కోట శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డిలు పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి గుడిపల్లి సాంబయ్య గ్రామ అధ్యక్షుడు నాయుడు శ్రీనివాసరెడ్డి, కోట సాయిబాబారెడ్డి, కోట పుల్లారెడ్డి, నాయుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన దళిత బహుజన ఉద్యమ నాయకులు

బాపట్ల, మార్చి 20: ఉమ్మడి రాష్ట్రం దళిత బహుజన ఉద్యమ నాయకులు శీలం రోజన్‌బాబు ఆయన అనుచరులతో కలిసి బుధవారం తెలుగుదేశంపార్టీ లో చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తనపై నమ్మకంతో దళిత నాయకులు టీడీపీలో చేరటం సంతోషదాయకమన్నారు. కలిసి పనిచేసి విజయం సాధిద్దామన్నారు. పార్టీలో చేరిన వారిలో శీలం రోజన్‌బాబు, దుడ్డు ప్రసన్నబాబురావు, తగరపు రవికుమార్, మార్పు దీనరాజు, గోళ్ళపూడి కిరణ్‌కుమార్, షేక్ రహీమ్, మంచాల ఆనంద్, గుమ్మడి కళ్యాణ్, బెజ్జం ఆనంద్, శీలం వంశీకృష్ణ, ఆర్య, నవీన్ కుమార్, బిటి.రమేష్, పి.క్రిష్టోఫర్, చల్లా షంసోన్, కరసాల బాలు, కరసాల పవన్, చల్లా శ్యామ్‌లు పార్టీలో చేరారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మందపాటి అంద్రేయ, మాజీ ఎంపీపీ దాసరి యోహను, ముప్పిరి రాజశేఖర్, పసుమర్తి యలమంద, సలగల సురేష్ పాల్గొన్నారు.



దళిత నాయకుడు శీలం రోజన్‌బాబు, ఆయన అనుచరులకు కండువాలు కప్పి టీడీపీలో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

ఫారం-6 దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తాం : కలెక్టర్

బాపట్ల, మార్చి 20: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ఫారం-6 దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తామని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నాయకులతో బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై ఎలాంటి దరఖాస్తులు స్వీకరించేది లేదన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించడానికి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లో రాజకీయపార్టీల ప్రచారం ఉండరాదని స్పష్టం చేశారు. హోర్డింగ్, ప్రచారబోర్డులు, గోడపత్రాల ద్వారా ప్రచారం చేయరాదని ఆయన తెలిపారు. మున్సిపాలిటిలోని హోర్డింగ్‌ల ద్వారా రాజకీయపార్టీల ప్రచారానికి అనుమతిలేవన్నారు. కేవలం జాతీయ రహదార్లు వెంట హోర్డింగ్‌లతో ప్రచారం చేసుకోవచ్చు అన్నారు. ఆర్వోలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా అనుమతులిస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున 50వేలకు మించి నగదు వెంట తీసుకెళ్ళరాదని స్పష్టం చేశారు. ధ్రువీకరణపత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు. పార్లమెంట్, శాసనసభ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా సిద్ధమౌతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బీజేపీ నాయకులు కేవీ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు దోనేపూడి రవి, బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి, టీడీపీ నాయకులు షేక్ మహ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన కలెక్టర్ పి.రంజిత్‌బాషా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బాపట్లటౌన్, మార్చి 20: బాపట్ల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరుప్రోలువారిపాలెంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం ఎంతో అవసరమని దీంతో ఆలోచన దృక్పథం, శక్తియుక్తులు ఎంతో పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థులంతా సేవాదృక్పథాన్ని కలిగియుండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రధాని సభలో పోలీసుల తీరు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం : కొల్లా

బాపట్లటౌన్, మార్చి 20 : చిలకలూరిపేటలోని బొప్పూడి గ్రామంలో జరిగిన ప్రజాగళం సభలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొనప్పటికి పోలీసులు బాధ్యతారహితంగా వ్యవహరించటం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాగళం సభకు సుమారు 10 లక్షల మంది పైగా పాల్గొన్న సభగా రికార్డు సృష్టించిందన్నారు. సభా ప్రాంగణంలో మైక్ సిస్టమ్ సక్రమంగా పనిచేయకపోవటానికి కారణం టీడీపీ నాయకుల అసమర్థతేనని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు దళితులు, బలహీనవర్గాలపై దాడులు, మహిళలకు రక్షణ లేక పోవటం, మహిళల మిస్సింగ్ కేసులు అధికంగా నమోదవ్వటం వైసీపీ ప్రభుత్వ బాధ్యతారహితానికి కారణమని కొల్లా అన్నారు.

పోలీసు కార్యాలయాలు తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



స్టేషన్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్

బాపట్ల, మార్చి 20: ఎన్నికలకోడ్ అమల్లోకి వచ్చినందున ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ బుధవారం బాపట్ల సబ్ జైలు, పోలీసు స్టేషన్‌లను, పోలీసు కార్యాలయాలను తనిఖీ చేశారు. ఆర్మ్‌డ్ రిజర్వుడు కార్యాలయాన్ని, ఎంటీ కార్యాలయాన్ని సందర్శించి పరిసరాల ను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియల్లో పోలీసుశాఖ విధులు చాలా కీలకమైనవని చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల సం ఘం నిబంధనలకు లోబడి ఎవరు విధులు వారు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. సరిహద్దుల్లో చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

రాష్ట్రానికి త్రిముఖ కూటమి ఎంతో అవసరం

● శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్

పిట్టలానిపాలెం, మార్చి 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంతో అవసరమని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. మండలంలోని చందోలు గ్రామపంచాయతీలో నిరైల్వేబోర్డు మాజీ సభ్యులు, టీడీపీ నాయకులు ఎంఎస్ నియాజి గృహంలో ఉపవాస దీక్షపరులైన ముస్లింలకు బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మతో కలిసి ఎంఏ షరీఫ్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని రంగాలను సర్వనాశనం చేశారని, ఎన్నికలు వచ్చే సమయంలో నిన్నమొన్నటి దాకా వేలకోట్ల రూపాయలను ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటంతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ కలవటంతో ఓట్ల కోసం ముస్లింలకు బీజేపీ శత్రువు అని ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేస్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ఈ మూడు పార్టీల కలయిక అవసరమని ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళుగా పోలవరంతోపాటు రాజధాని అమరావతిని చిన్నాభిన్నం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో నీతి, నిజాయితీ నిబద్ధత కలిగిన వేగేశన నరేంద్రవర్మకు విజయం చేకూర్చాలని అన్నారు. వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ మానవతా దృక్పథం కలిగిన ముస్లింలు నియోజకవర్గ స్థాయిలో తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకరరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దాల ముసలయ్య, టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతిరాజు, మహ్మద్ రజాక్, మహ్మద్ ఖాశీం, చందోలు టీడీపీ యువ నాయకులు సయ్యద్ నిజాం, కళ్ళంహరినాథరెడ్డి, కర్లపాలెం, బాపట్ల, పిట్టలవానిపాలెం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, నరేంద్రవర్మ తదితరులు



పది పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

పది ఆంగ్ల పరీక్షకు జిల్లాలో 95 శాతం హాజరు నమోదు

బాపట్లటౌన్, మార్చి 20: పదోతరగతి ఆంగ్ల పరీక్షకు జిల్లాలో 108 కేంద్రాల్లో 16,952 మంది హాజరు కావాల్సి ఉంది. అందులో 16,424 హాజరు కాగా 528 మంది గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరావు అద్దంకి, చీరాలలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 26 కేంద్రాల్లో విద్యార్థులను తనిఖీ చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : ఎస్పీ

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిచే పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. బుధవారం ఆయన బాపట్ల ము న్సిపల్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌ను సందర్శించి పరీక్ష కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలను అధికారులు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి అన్ని కట్టుదిట్టమై న చర్యలు చేపట్టామన్నారు. జిల్లాకేంద్రం బాపట్లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నామని విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవచ్చునని తెలియజేశారు.

ఫార్మా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

● బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు



సభలో మాట్లాడుతున్న ముప్పలనేని శ్రీనివాసరావు

బాపట్లటౌన్, మార్చి 20: ఫార్మసీ విద్యార్థులకు దేశ, విదేశాల్లో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం బాపట్ల ఫార్మసీ కళాశాలలో ఆఖరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది ఫార్మసీ విద్యార్థులు ప్రపంచంలో వివిధ దేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ప్రతివిద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానంతో కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్ ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అల రింప చేశాయి. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరి కొమ్మినేని హరిపద్మ ప్రసాద్, ఉపాధ్యక్షులు రామ్మోహనరావు, గెల్లి దిలీప్, ట్రెజరర్ తాళ్ళూరి రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా బాలాలయ ప్రతిష్ఠ మహోత్సవం

బాపట్ల, మార్చి 20: పట్టణంలోని సూర్యలంకరోడ్డులో ఉన్న సువర్చల సమే త ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. బుధవారం బాలాలయ ప్రతిష్ఠ చేశారు. దేవదాయశాఖ ద్వారా కోటి రూపాయల నిధులు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మూడు రోజులుగా నిత్యహోమాలు, అభిషేకాలు, మహాశాంతిహోమం, పూర్ణాహుతి అనంతరం బాలాలయ స్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నెమలికంటి హనుమంతరావు, పూసపాటి శ్రీకాంత్, మారుతి, కొలనుమోహన్, దుద్దుకూరి హనుమంతరావు, వక్కలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల విశ్రాంతి గృహనిర్మాణానికి రూ.10లక్షలు

బాపట్ల, మార్చి 20 : బాపట్ల వ్యవసాయ కళాశాలలో పూర్వవిద్యార్థుల ఆర్థి క సహకారంతో అలుమ్ని అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ ట్రస్టఫర్ కాలేజి డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పూర్వవిద్యార్థుల విశ్రాంతి గృహనిర్మాణానికి 1967-1971 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.10,41,116ల విరాళాన్ని చెక్కు రూపంలో బుధవారం అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావుకు అందజేశారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు విచ్చేసిన పూర్వ విద్యార్థు లు ఎం భాస్కరరావు, కే భాస్కరరావు, ఎం రమాదేవి, సీహెచ్ శ్రీనివాసరావు, సౌభాగ్యలక్ష్మి, వై సాంబశివరావులు చెక్కును అందజేశారు. అలుమ్నిహౌస్ నిర్మాణానికి పూర్వవిద్యార్థుల స్పందన అపూర్వమని అసోసియేట్ డీన్ పేర్కొన్నారు. భవన నిర్మాణానికి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. జూన్ నెల నాటికి 12రూమ్‌లు పూర్తి చేస్తారన్నారు.

అగ్నిప్రమాద కుటుంబానికి అండగా ఉంటా

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నరేంద్రవర్మ

బాపట్ల,మార్చి 20 : అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి అండగాఉంటానని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పేర్కొన్నారు. బాపట్ల మండలంలో మున్నంవారిపాలెంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో మున్నం చినకొండలురెడ్డి గృహం దగ్ధమైంది. ప్రమాదం గురించి తెలుసుకున్న నరేంద్రవర్మ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, గ్రామపార్టీనాయకులు, పెద్దలు తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం వ్యాన్‌లో పైప్‌ల తరలింపు

రేపల్లె, మార్చి 20: పట్టణంలోని నల్లూరునార్త్‌కు చెందిన ఇంటింటికి రేషన్ బియ్యం వ్యాన్ కాళేపల్లి ఈశ్వరరావు దుకాణంలో నిబంధనలకు విరుద్ధంగా పైపులు లోడ్ చేస్తూ బియ్యం తరలించకుండా ప్రైవే టు కార్యక్రమాలకు వాడుకుంటున్నారు. నల్లూరు నార్త్‌కు చెందిన ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీకి చెందిన ఏపీ 99టీఆర్ 1478నెంబర్ గల వాహనంలో పైపు లైన్లు పైపులు, శానిటరీ సామాన్లు, సిమెంట్ బస్తాలు వేసుకుని సొంత కార్యక్రమాలకు వాడుకుంటున్నారు. రేషన్ బియ్యం వ్యాన్‌లో ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుల ద్వారా వాడుకోవటంతో ప్రజలు నివ్వెరపోతున్నారు. ప్రభుత్వ ఆస్తులు కూడా ఈ విధంగా సొంత పనులకు వాడుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రేషన్‌బియ్యం వ్యాన్‌లో పైపులు లోడ్ చేస్తున్న డ్రైవర్లు

దళితుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

రేపల్లె, మార్చి 20: నియోజకవర్గంలో 45వేల ఓట్లు కలిగిన దళితులకు భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే విధంగా దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు దారం సాంబశివరావు, జీ.ప్రశాంత్‌లు అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గ దళిత ఆత్మీయ వర్గ సమావేశం పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ సాయంత్రం 3 గంటలకు క్లాత్ మర్చంట్ హాలులో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత ఎంప్లాయిస్ ఫెడరేషన్స్, రేపల్లె నియోజ కవర్గ పరిదిలోని వివిద విభాగాల్లో ఉన్న సంఘాలు పాల్గొని జయప్ర దం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి బుజ్జిబాబు, ఎం.సుధాచంద్రహాసన్, కె.శ్రీను, నాగేశ్వరరావు, కె.సర్జన్‌రావు, కె.ప్రతాప్, ఎ.నాగేశ్వరరావు, జీ.కుమార్, సీహెచ్ మణిలాల్, కె.మస్తాన్, టి.శ్యామ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిల హల్‌చల్

కొల్లూరు, మార్చి 20 : 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఆక తాయిలు హల్ చేస్తున్నారు. ఆయా కేంద్రాల వద్ద కొంత మంది యువకులు ద్విచక్ర వాహనాలతో హల్‌చల్ చేస్తుండటంతో పరీక్ష రాయడానికి వచ్చిన బాలికలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత, బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పా టు చేశారు. పరీక్ష సమయం 9.45 నిమిషాలకు కాగా వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు రావడం, అదే సమయంలో ఆకతాయిలు ఆయా కేంద్రాల వద్దకు చేరి, ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేస్తుండంతో ఆ వాహనాలతో ఎవరిని ఢీ కొడతారోనని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మంగళవా రం ఉదయం పరీక్ష కేంద్రానికి వచ్చిన ఓ బాలికను ఓ సైకిలిస్టు ఢీ కొట్టాడు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది ఉన్నా వీటి గురించి పట్టించుకోవడం లేదని, విద్యార్థుల రక్షణ నిమిత్తం పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిల వెకిలి చేష్టలను నివారించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పది పరీక్షలకు 35 మంది గైర్హాజరు

కొల్లూరు, మార్చి 20: పదో తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 35 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. కొల్లూరు బాలికోన్నత పాఠశాలలో 195లో 177 మంది, బాలుర ఉన్నత పాఠశాలలో 200లో 194మంది, అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 104లో 93మంది హాజరు కాగా, ఆయా పరీక్ష కేంద్రాల్లో మొత్తం 35మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో తెలిపారు.

ఈతేరు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు

బాపట్ల, మార్చి 20: ఐసీడీఎస్ బాపట్ల ప్రాజెక్టు పరిధిలోని అప్పికట్ల సెక్టార్ ఈతేరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. పోషణ వేడుక, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ కె.కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి.మార్తమ్మ, సచివాలయ ఏఎన్ఎం ఉషా, ఎంఎస్‌కేలు వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త కె.గీత, తల్లులు హాజరయ్యారు. ప్రతిఒక్కరు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

భ్రమరాంబ మల్లేశ్వరుడికి ఊరేగింపు రథం

భట్టిప్రోలు, మార్చి 20: భ్రమరాంబ మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గ్రామానికి దాతలు స్వామివారికి ఊరేగింపునకు అవసరమైన ఉత్సవ రథంను దాతలు బహూకరించారు. రూ.3 లక్షలు విలువ గల రథానికి దేవస్థానం ఆవరణలో విశేష పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామివార్లకు నిర్వహించే గ్రామోత్సవానికి ఉపయోగించేందుకు వీలుగా రథాన్ని గ్రామానికి చెందిన ఉద్దంటి బాలకృష్ణ దంపతులు దేవస్థానానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టీ లు, కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, పద్మశాలీయ సంఘీయులు పాల్గొన్నారు.



ఊరేగింపు రథంను దేవస్థానానికి బహుకరిస్తున్న దాతలు

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

భట్టిప్రోలు, మార్చి 20: భట్టిప్రోలు గ్రామానికి చెందిన 50 వైసీపీ కుటుంబాలు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బట్టు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. మాజీ మంత్రి ఆనందబాబు టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు సభ్యుడు వంగర వీరయ్య, నాయకులు కొలుసు పోతురాజు, ఆరేపల్లి శంకర్, దామర్ల మోహనరావు, దామర్ల నాగరాజు, దామర్ల యోగేశ్వరరావు, గుంజా లక్ష్మయ్య గుంజా నాగరాజు, వంగర చిదంబరరావు, బట్టు వాసు వీరితో పాటుగా 50మంది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పని చేయాలని నిశ్చయించుకుని టీడీపీలో చేరుతున్నట్లు నాయకులు తెలియజేశారు. పార్టీలోకి వచ్చిన వారిని మాజీ మంత్రి ఆనందబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనపర్తి సుందరరావు, కర్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన కార్యకర్తలకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

ఉమ్మడి అభ్యర్థి ఆనందబాబును గెలిపించాలి

● టీడీపీ నేతల ప్రచారం

కొల్లూరు, మార్చి 20 : టీడీపీ, జనసేన, బీజేపీ వేమూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గెలిపించాలని కోరుతూ టీడీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మండలపరిధిలోని పోతార్లంక గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరిస్తూ తమ అభ్యర్థి ఆనందబాబుకు ఓటు వేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ ఐదేళ్ళ వైసీపీ పాలనలో మచ్చుకైనా అభివృద్ధి అనేది కనిపించలేదని ఓటర్లు గుర్తించి తమ ఓటును ఉమ్మడి అభ్యర్థి వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మైమురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, పార్టీ నాయకులు కొల్లి శివరామకృష్ణప్రసాద్, సుంకర రమేష్, కొల్లి ప్రసాద్, కాంతారావు, ఈడ్పుగంటి బుజ్జి, గుమ్మడి సాంబశివరా వు, కోగంటి శివ వెంకటేశ్వరరావు, జీఎల్‌జి భగవాన్, సుంకర కోటేశ్వరరావు, కొల్లి భాస్కరరావు, సుంకర నాగేశ్వరరావు, దూళిపూడి కృష్ణ, దొడ్డపనేని వెంకటేశ్వరరావు, కొల్లి సాయిబాబు, వేములపల్లి మోహన్‌కృష్ణ, ఆలూరి సుందరరావు, కొమ్ము తులామాన్, మున్నంగి విజయ్, బుర్రి జగన్, మోర్ల వెంకటేశ్వరరావు, తోట సాంబయ్య, కుడితిపూడి బసవయ్య, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోతార్లంకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

రేపల్లె, మార్చి 20: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం బుధవారం వేద పండితుల మంత్రోచ్చరణతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికారునరావు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు పదివేలమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య ఆలయ కమిటీ సభ్యులు తూనుగుంట్ల పాండురంగారావు, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్తా, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్

ఎన్నికల కోడ్ అమల్లో అధికారుల నిర్లక్ష్యం

● శిలాఫలకాలపై దర్శనమిస్తున్న జగన్, నాగార్జున, సురేష్‌ల చిత్రాలు

కొల్లూరు, మార్చి 20: ఎన్నికల కోడ్ అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి నాలుగు రోజులు గడచినా గతంలో అభివృద్ధి పథ కాల కోసం ఆవిష్కరించిన శిలాఫలకాలపై రాజశేఖర్‌రెడ్డి, జగన్, నాగార్జున, సురేష్‌ల చిత్రాలను కనిపించకుండా చర్యలు తీసుకునే పనిలో అధికారులు విఫలమయ్యారు. కొల్లూరు ఎస్సీ కాలనీలో ఓ శిలాఫలకంపై మంత్రి నాగార్జున చిత్రానికి ముసుగు వేయకపోవడం, మండల పరిధిలోని అనంతవరంలోని ఓ ప్రాథ మిక పాఠశాల నాడు-నేడు పనుల్లో భాగంగా ఆవిష్కరించిన శిలాఫలకంపై ముఖ్యమంత్రి చిత్రపటంతో సహా, మంత్రి, ఎంపీ ల చిత్రాలను కనిపించకుండా చర్యలు తీసుకోకపోవడంపై ఇతర రాజకీయ పార్టీ నాయకులు, అధికారుల తీరును విమర్శిస్తున్నాయి. టీడీపీ, జనసేన పార్టీలు అభిమానులు కార్యకర్తలు తమ నివాస గృహాలపై సొంతంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు, జెండాలను తొలగించడంలో చూపిన శ్రద్ధ అధికార పార్టీ నేతల చిత్రాలను కనుమరుగు చేయడంలో చూపించడం లేదని వివిధ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.



కొల్లూరులో మంత్రి నాగార్జున చిత్రంతో ఉన్న శిలాఫలకం



అనంతవరంలో జగన్, నాగార్జున, సురేష్ చిత్రపటాలతో దర్శనమిస్తున్న శిలాఫలకాలు

క్రీడా ఉపకరణాల నిమిత్తం నగదు అందజేత

అమృతలూరు, మార్చి 13: స్థానిక తూర్పు ఎస్సీ కాలనీకి చెం దిన యూత్ సభ్యులకు క్రీడా ఉపకరణాల నిమిత్తం దాత ఎన్నారై క్రొత్తపల్లి రామకృష్ణ నగదును బుధవారం రాత్రి అందజేశారు. యూత్ సభ్యులకు క్రీడల నిమిత్తం అవసరమైన క్రీడా ఉపకర ణాలు కొనుగోలు చేసుకునేందుకు రూ.20వేల నగదును తెలుగు దేశం పార్టీ నాయకులు క్రొత్తపల్లి రవీంద్రబాబు, గొట్టిపాటి గంగాధర్ చేతుల మీదగా యూత్ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో క్రొత్తపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈత.. కారాదు గుండెకోత..!

- తీరప్రాంతానికి పెరుగుతున్న పర్యాటకుల తాకిడి
- సముద్ర స్నానాల్లో అప్రమత్తత అవసరం
- లేదంటే భారీ మూల్యం చెల్లించాల్సిందే


రామాపురం తీరంలో మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు, స్నేహితులు (ఫైల్)

చీరాల, మార్చి 20 : ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు పూర్తయ్యాయి. సెలవులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతంలో పర్యాటకుల తాకిడి పెరిగింది. సముద్ర స్నానాలకు పర్యాటకులు మక్కువ చూపుతుంటారు. అంతవరకు మంచిదే. ఆనందం, ఆహ్లాదంతో ఆటవిడుపు రోజులు ఉల్లాసంగా సాగేవిధంగా పర్యాటకులు ప్లాన్ చేసుకోవాలి. గతంలో తీరప్రాంతంలో సముద్రస్నానాల్లో జరిగిన అపశృతులను గుర్తెరిగి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే కొన్ని సందర్భాల్లో ప్రాణాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తోంది.

చీరాల నియోజవకర్గంలో విస్తారంగా తీరప్రాంతం ఉంది. చీరాల మండలం వాడరేవు నుంచి వేటపాలెం మండలం రామాపురం, కఠారివారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెంల వరకు తీరంవెంట సెలవు రోజుల్లో పర్యాటకుల తాకిడి గణనీయంగా ఉంటుంది. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. వేసవి సెలవులు నడుస్తున్నాయి. 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. అవి కూడా పూర్తయితే తీరానికి మరికాస్త తాకిడి పెరుగుతోంది. ఇక సెలవు రోజుల్లో పెద్దలు, పిల్లలు అనే తారతమ్యం లేకుండా తీరంలో ప్రధానంగా సముద్రస్నానాలకు పోటీ పడుతుంటారు. కొందరు ఈత సరదాను తీర్చుకుంటుంటారు. అంత వరకు బాగానే ఉంది. అయితే కొన్ని సందర్భాల్లో సమూహంగా వచ్చిన వారు ఒకరికంటే ఒకరు లోతుకు వెళ్లాలనే తలంపుతో పోటీ పడి అలలతాకిడికి గురై గల్లంతయిన సందర్భాల్లో అనేకం ఉన్నాయి. గల్లంతయిన వారిలో సింహ భాగం విగతజీవులుగా మారుతుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో సముద్రం లోతుకు వెళ్లి అలలకు చిక్కుకున్న వారిని మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లు రక్షించిన సందర్భాలు ఉన్నాయి. అయితే అన్ని వేళలు సాయం అందకపోవచ్చు. ఈ నేపథ్యంలో పర్యాటకంగా సముద్రస్నానాలకు, ఆటవిడుపుగా వచ్చేవారు ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలి

ప్రధానంగా పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉన్నప్పుడు సముద్ర తీరప్రాంతాలలో అవసరమైనచోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి. దీంతో పాటు మెరైన్ పోలీసులు, పోలీసులు కూడా ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం అవసరం. వచ్చిన పర్యాటకులలో కొందరు తీరంలో మద్యం సేవించడం పరిపాటి. అలాంటి సందర్భాల్లో మద్యం సేవించిన వ్యక్తులు సముద్రంలో దిగకుండా ఉంటే మంచిది. అందుకు అధికారులు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మొత్తం మీద సముద్రానికి ఆటవిడుపుగా వచ్చేవారిలో ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా స్థానిక పంచాయితీ, రెవెన్యూ, పోలీస్, మెరైన్ పోలీస్ సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను అమలు పరచాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.


సత్రానికి భూమిపూజ చేస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

రామకూరు కొండపై సత్రానికి శంకుస్థాపన

పంగులూరు, మార్చి 20 : మండలంలోని రామకూరు గ్రామంలో కొండపై కొలువుదీరిన శ్రీ గంగా బాలాత్రిపురసుందరీ సమేత రామలింగేశ్వరస్వామి దివ్య సన్నిధిలో నిర్మించనున్న ఆర్యవైశ్య నూతన సత్రం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.3కోట్ల వ్యయంతో ఈ సత్రాన్ని నిర్మించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామలింగేశ్వరస్వామి సన్నిధిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో సత్రాన్ని నిర్మిస్తామని ఆర్యవైశ్య ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్లపాలెం శివస్వామి, ఒంగోలు మున్సిపల్ మాజీ ఛైర్మన్ యక్కల తులశీరావు హాజరయ్యారు. శాస్త్రోక్తంగా జరిగిన పూజా కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు, ఎక్కల వంశస్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముఖద్వారం నిర్మాణానికి పూజ

పర్చూరు, మార్చి 20: పర్చూరులోని వైజంక్షన్‌లో రూ.3కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన శ్రీ అభయాంజనేయస్వామివారి ఆలయానికి ముఖద్వార నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహదాత ప్రవాసాంధ్రుడు చిమటా శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో రూ.7లక్షల వ్యయంతో ముఖ ద్వార నిర్మాణం చేయనున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కోటా హరిప్రసాద్, కఠారి సురేంద్రబాబు, రంగిశెట్టి ఆంజనేయులు, కోటా శ్రీనివాసరావు, లగడపాటి శంకర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రంగిశెట్టి రామాంజనేయులు, చిమటా పాల్గొన్నారు.

గోశాల నిర్మాణానికి భూమి పూజ


గోమాతకు గ్రాసం తినిపిస్తున్న వెంకటేష్

చీరాల,మార్చి 20 : శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం గోశాల నూతన నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి కరణం వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోమాతలకు గ్రాసం తినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడు గడ్డివాములు దగ్ధం


కాలిపోతున్న గడ్డి వాములు

చీరాలటౌన్, మార్చి 20 : ప్రమాదవశాత్తు అంటుకున్న మంటలు కారణంగా ఏడు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఈఘటన బుధవారం స్థానిక హరిప్రసాద్ నగర్‌లో చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న చీరాల, బా పట్ల అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇసుక దర్శి కొండపై మంటలు


కొండపై కనిపిస్తున్న మంటలు

మార్టూరు, మార్చి 20 : ఇసుక దర్శి కొండపై బుధవారం రాత్రి మంటలు కనిపించాయి. ఈ కొండపై ఎర్ర మట్టిని తవ్విన గుంతలు ఉన్నాయి. ఇంకా చెట్లు చేమలు ఉన్నాయి. అయితే సాయంత్రం ఈ కొండపై మంటలు ప్రజలకు కన్పించాయి. కొండపై ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా లేదా అనుకోకుండా మంటలు చెలరేగాయా అని జ్రలు అంటున్నారు. రాత్రి సమయానికి కొండకింది నుంచి వ్యాపించిన మంటలు కొండపైకి చెలరేగాయి. మేకలను కొండపైకి మేపుకోవడానికి వెళ్లినవారు పొరపాటున సిగిరెట్ లేదా బీడీని పడేసి ఉంటారా. ఇంకేమైనా జరిగి నిప్పు రాజుకుందా అని ఇసుకదర్శి గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. రాత్రి 8 గంటల సమయంలో మంటలు కన్పించాయి.

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

చీరాలటౌన్, మార్చి 20 : రైలు పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో 65 సంవత్సరముల వృద్ధురాలు మృతిచెందిన సంఘటన బుధవారం చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. ఆ వృద్ధురాలు వంగపువ్వు రంగు జాకెట్, బులుగు రంగుపై ఎరుపు ఆకుపచ్చ రంగు డిజైన్ చీర ధరించి ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

రోటావేటర్‌లో పడి రైతుకు గాయాలు

అద్దంకి, మార్చి 20 : దున్నేందుకు సిద్ధమైన రోటావేటర్‌లో పడి రైతు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని చినకొత్తపల్లికి చెందిన మానం తిరుపతయ్య తన పొలాన్ని దున్నేందుకు బుధవారం ట్రాక్టర్‌ను తీసుకుని వెళ్లారు. రోటావేటర్‌తో పొలం దున్నేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తిరుపతయ్యకు ఫోన్ రావడంతో మాట్లాడేందుకు తిరుపతయ్య పక్కకు వెళ్లారనుకొని డ్రైవర్ ట్రాక్టర్‌ను ముందుకు కదిలించాడు. దీంతో తిరుపతయ్య రోటావేటర్‌లో పడడంతో గాయపడ్డారు. విజయవాడ సమీపంలోని ఆసుపత్రికి ఒక కాలి పాదాన్ని తొలగించారు. రెండవ కాలి పాదం కూడా నుజ్జునుజ్జయింది.

రేపటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

కారంచేడు(పర్చూరు), మార్చి 20 : కారంచేడు గ్రామంలోని శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి వారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి 26 వరకు జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి : సీఐ

పంగులూరు, మార్చి 20 : సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి కోరారు. మండలంలోని రామకూరు, ఆరికట్లవారిపాలెం గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సందర్భంగా సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో కలసి పురవీధులలో బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


కవాతు చేస్తున్న పోలీస్ అధికారులు


బాధితుడిని పరామర్శిస్తున్న టీడీపీ బీసీ సెల్ నాయకులు

దాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలి

చీరాల,మార్చి 20 : రోడ్డు విషయంలో టీడీపీ కార్యకర్తపై దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ బీసీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమోదగిరి పట్నంలో యర్ర రూపానందం అనే టీడీపీ కార్యకర్త ఇంటి ముందు వేసే సిమెంట్ రోడ్డు తన స్థలంలోకి వస్తుందని, దీనిపై సర్వే చేయించి తరువాత రోడ్డు వేయాలని అడిగినందుకు వైసీపీకి చెందిన సాధు రాఘవ, మరికొందరు అతనిపై దాడిచేసి గాయపరిచారని టీడీపీ బీసీ సెల్ నాయకులు తెలిపారు. దాడి చేసిన వారిపై చర్యలకు పట్టుబట్టారు. బుధవారం బాధితుడు రూపానందంను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు డోల శివకుమార్, గుత్తి వీరప్రసాద్, బొగ్గుల పార్థసారథి, చప్పిడి వెంకట్రావు, చెన్నంశెట్టి ప్రసాద్, అంగిరేకుల వెంకటేశ్వరరావు, కోసూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాలేటితో కొండయ్య భేటీ


భేటీ అయిన కొండయ్య, పాలేటి

చీరాల,మార్చి 20 : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రా మారావును మర్యాద పూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. పాలేటి హాస్పిటల్‌లో వారిద్దరూ మంతనాలు సాగించారు. భవిష్యత్ రాజకీయ అడుగులపై చర్చ జరిగినట్లు స మాచారం.

పది పరీక్షలలో అలసత్వం వద్దు


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ శివకుమార్

చీరాలటౌన్, మార్చి 20 : పది పరీక్షల విధుల్లో సిబ్బంది అలసత్వం ప్రద ర్శించవద్దని ఈపూరుపాలెం ఎస్సై మర్రి శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలో సుమారు మూడు రోజుల నుంచి పది పరీక్షలు జరుగుతున్నాయి. ఈక్రమంలో సంబంధిత అధికారులు మండలంలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1643 మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో 40 మంది విద్యార్థులు బుధవారం గైర్హాజరు అయ్యారు. ఈ విషయమై పోలీసులు కూడా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే బుధవారం ఈపూరుపాలెం ఎస్సై స్టేషన్ పరిధిలోని సరీక్ష కేంద్రాల వద్దకు చేరుకుని విధి నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

పకడ్బందీగా పరీక్షలు

సంతమాగులూరు : సంతమాగులూరు మండలంలో పదో తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంఈవో కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం నిర్వహించిన పరీక్షలకు 655 మంది విద్యార్థులకుగాను 10 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సంతమాగులూరు మండలంలో చవిటిపాలెం హైస్కూలులో 2, సంతమాగులూరు హైస్కూలులో 4, ఏల్చూరు హైస్కూలులో 2, మక్కెనవారిపాలెం హైస్కూలులో 2 మొత్తం 10 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఎంఈవో తెలిపారు.

వైభవంగా అభయాంజనేయ విగ్రహావిష్కరణ


అభయాంజనేయుని విగ్రహం

యద్దనపూడి, (మార్టూరు) మార్చి 20: యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో బుధవారం అభయాంజనేయ స్వామి సుధా విగ్రహ ఆవిష్కరణ కార్యక్ర మం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండవీటి జ్యోతిర్మయి విచ్చేశారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం జ్యోతిర్మయి భక్తులనుద్దేశించి మాట్లాడారు. నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సభా వేదికపై జ్యోతిర్మయి అన్నమాచార్యుల సంకీర్తనలను పాడి, వాటి గొప్పతనాన్ని భక్తులను అలరించారు. వెంకటేశ్వరస్వామి వారి ప్రాసస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో బాలికలు వేసిన కోలా టం ఆకట్టుకున్నది. అనంతరం భక్తులకు భారీగా అన్న సంతర్పణ చేశారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన

అద్దంకి, మార్చి 20 : అద్దంకి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల సామగ్రి భద్రపరిచేందుకు పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్‌ను బుధవారం అధికారులు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునిల్ కుమార్, చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్, తహసీల్దార్ మహబూబ్ సుభాని, సీఐ కృష్ణయ్య, ఆర్ఐ శంకర్ ఉన్నారు.


స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న

తిరునాళ్లకు కోడ్ ఆంక్షలు

- ఆర్కెస్ట్రా, డ్యాన్స్‌లకు అనుమతి లేదు
- చీరాల డీఎస్పీ ప్రసాద్


మాట్లాడుతున్న చీరాల డీఎస్పీ ప్రసాద్

అద్దంకి, మార్చి 20 : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సింగరకొండ తిరునాళ్ల నిర్వహణపై అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ సూచించారు. శింగరకొండ 69వ వార్షిక తిరునాళ్ల ఈనెల 25వ తేదీన జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై బుధవారం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ ప్రభలపై ఆర్కెస్ట్రా, డ్యాన్స్‌లకు అనుమతులు లేవని తెలిపారు. విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే వ్యక్తులు పార్టీల జెండాలను కట్టవద్దన్నారు. తిరునాళ్ల ప్రశాంతంగా జరిగేందుకు సుమారు 750 నుంచి 800 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఆయా శాఖల ద్వారా చేపడుతున్న పనులను అధికారులు వివరించారు. ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల ఈవోలు సుభద్ర, కోటిరెడ్డి, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, సీఐ కృష్ణయ్య, ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు పాల్గొన్నారు.

వాసవీమాత విగ్రహానికి ఊరేగింపు


అమ్మవారిని ఊరేగిస్తున్న ఆర్యవైశ్యులు

మార్టూరు, మార్చి 20: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహానికి బుధవారం పురవీధులలో ఊరేగించారు. అనంత రం దేవాలయం వద్దకు తీసుకు వచ్చారు. శుక్రవారం బొడ్డురాయి సెంటరు సమీపంలో కన్యకా పరమేశ్వరి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మహాబలిపురంలో వాసవీ మాత విగ్రహాన్ని ప్రత్యేక నిపుణుల ద్వారా తయా రు చేయించారు. మార్టూరుకు చేరిన అమ్మవా రి విగ్రహాన్ని ఓంకార్ మినరల్స్ నుంచి ఆర్యవైశ్య యువకులు, కమిటీ సభ్యులు ఊరేగింపుగా దేవస్థానానికి తీసకొచ్చారు. మహిళలు వార్లుపోసి పూలతో పూలతో అమ్మవారికి స్వాగతం పలికారు. గురువారం ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు.

తొలిరౌండ్ పొగాకు అమ్మకాలు పూర్తి

కొండపి, మార్చి 20 : కొండపిలోని వేలం కేంద్రంలో తొలిరౌండ్ పొగాకు అమ్మకాలు బుధవారంతో పూర్తయ్యాయని వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. రెండో రౌండ్ గురువారం నుంచి మొదలవుతుందన్నారు. అందులో బ్యారన్‌కు 4 బేళ్ల చొప్పున విక్రయాలకు అనుమతించామన్నారు. రైతులు గ్రేడింగ్ సరిగా చేసుకుని బేళ్లను వేలానికి తీసుకువచ్చి గిట్టుబాటు ధరలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


గ్యారేజీ నుంచి బయటకు వస్తున్న హనిమిరెడ్డి

బస్టాండ్‌లో హనిమిరెడ్డి ప్రచారం

ఆర్టీసీ గ్యారేజీలో కలియతిరిగిన వైసీపీ నేతలు

అద్దంకి, మార్చి 20 : వైసీపీ అద్దంకి అభ్యర్థి పాణెం హనిమిరెడ్డి బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వైసీపీ కండువా వేసుకొని గ్యారేజ్‌లో కూడా తిరగడం విమర్శలకు తావిచ్చింది. పాణెం హనిమిరెడ్డి బుధవారం అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూ వైసీపీ కండువా వేసుకొని గ్యారేజీలోకి వెళ్లి డీఎం రామ్మోహనరావుతో చర్చించారు. అదేసమయంలో గ్యారేజీ ఆవరణలో కార్మికులు కూడా విధులు నిర్వహిస్తున్నారు. గ్యారేజీలో కార్మికులు ఉన్న సమయంలో హనిమిరెడ్డి మెడలో కండువా వేసుకొని ఉండగా ఆయన వెంట మిగిలిన వైసీపీ నేతలు కూడా ఉన్నారు. వైసీపీ కండువాలతో గ్యారేజీ తిరగడం చర్చనీయాంశంగా మారింది.

సువిధ పోర్టల్, సీ-విజిల్‌పై అవగాహన

కొండపి, మార్చి 20 : ఎన్నికల నేపథ్యంలో సువిధ పోర్టల్, సీ-విజిల్ యాప్‌లపై రాజకీయ పార్టీల నాయకులకు ఈఆర్వో ఎ.కుమార్ అవగాహన కల్పించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, పార్టీలు ఏవైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విషయాలను సీ విజల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

గ్రామస్థులు కలసికట్టుగా కదిలారు

- కల సాకారానికి శ్రీకారం
- హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి అడుగులు



భూమిపూజ చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు, గ్రామస్థులు

పర్చూరు, మార్చి 20: శ్మశాన వాటిక అభివృద్ధికి గ్రామస్థులు కలసికట్టుగా కదిలారు. ఆ పనులకు వెనువెంటనే శ్రీకారం చుట్టారు. పర్చూరులోని హిందూ శ్మశాన వాటిక డంపింగ్ యార్డులను తలపిస్తోంది. ఎక్కడ చూసినా చిల్లచెట్లు, వ్యర్థాలతో ప్రాంగణం అధ్వానంగా మారింది. శ్మశాన వాటికలోని మంచినీటి కొలను సైతం వ్యర్థాలతో కలుషితంగా మారి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో అంత్యక్రియల నిర్వహించే సమయంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక పక్క చెత్తాచెదారం మరో పక్క కంపుతో అంత్యక్రియలు నిర్వహించుకునే సమయంలో తీవ్ర ఇక్కట్లు పడాల్సిన దుస్థితి ఉంది. పల్లెల్లో సైతం శ్మశాన వాటికలను అభివృద్ధి పరిచి సుందరంగా తీర్చిదిద్దుకుంటున్నా నియోజకవర్గ కేంద్రమైన పర్చూరులో మాత్రం హిందూవ శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక పోవడం పర్చూరు వాసులను కలచివేసింది. దీనిపై ఆంధ్రజ్యోతిలో డంపింగ్ యార్డును తలపిస్తున్న పర్చూరు శ్మశాన వాటిక అనే శీరిర్షకన కథనం వెలువడింది. దీంతో శ్మశాన వాటిక దుస్థితిపై గ్రామస్థులు స్పందించారు. గ్రామానికి చెందిన కొంత మంది కమిటీగా ఏర్పాటు చేసుకొని శ్మశాన వాటికను అభివృద్ధి పరిచే విధంగా కార్యాచరణ చేపట్టారు. అందులో భాగంగా బుధవారం భూమిపూజ నిర్వహించి ఎక్స్‌కవేటర్ సహాయంతో చిల్లచెట్లను తొలగించే విధంగా పనులు చేపట్టారు. అభివృద్ధి కార్యక్రమంలో గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమని తిరుమలతోని హాదిరాంజీ మఠం డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన కఠారి రమేష్ నాయుడు, జనసేన నాయకులు ఆలా అనిల్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటా హరిప్రసాద్, కఠారి సురేంద్ర, మంగళగిరి కోటేశ్వరరావు, తులసి శివనాగేశ్వరరావు, గోవిందరావు, మల్లా శ్రీను, గడ్డిపాటి శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి నరసింహం, తులసి భువనేశ్వరరావు, రంగిశెట్టి ఆంజనేయులు, రామాంజనేయులు, కంచనపల్లి రమేష్, ఒగ్గిశెట్టి కృష్ణారావు, తులసి భాస్కర్, చెందు లక్ష్మీ పాల్గొన్నారు.

భారమైన డిజిటల్ సంతకం

- సాగని భూముల ఆన్‌లైన్
- రైతుల ఆవేదన



పంగులూరు, మార్చి 20 : రెవెన్యూ కార్యాలయంలో వ్యవసాయ భూములు ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో డిజిటల్ సంతకం భారంగా మారిందని ముప్పవరం గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ముప్పవరం, కొండమూరు గ్రామ రెవెన్యూ పరిధిలో తమకు పూర్తి హక్కు కలిగి గతంలో ఆన్‌లైన్ చేసిన వ్యవసాయ భూమి నేడు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదన్నారు. సంబంధిత భూములను ఆన్‌లైన్ చేసేందుకు తగిన ధ్రువపత్రాలను కార్యాలయంలో ప్రొసీజర్ ప్రకారం సమర్పించి రోజులు గడుస్తున్నా డిజిటల్ సంతకానికి నోచుకోక ఇబ్బంది పడుతున్నామని ముప్పవరం గ్రామ రైతులు వేల్పుల కోటయ్య, బోడెంపూడి ప్రమీల, గరిమిడి రాఘవమ్మలు ఆరోపించారు. జేవీ పాలెం ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘంలో మూడేళ్లుగా తమపేరున ఉన్న వ్యవసాయ భూమిపై 1బీని సమర్పించి వ్యవసాయ రుణం పొందుతూ తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రుణం పొందేందుకు మూడేళ్ల క్రితం సమర్పించిన 1బీ ధ్రువపత్రం చెల్లదని, మళ్లీ సమర్పించాలని పీఏసీఎస్ అధికారులు కోరడంతో 1బీ పొందేందుకు ఆన్‌లైన్‌లో పరిశీలించగా ఆన్‌లైన్‌లో తమ పేరున భూమి నమోదై లేదని రైతులు అంటున్నారు. తమ భూమిని తిరిగి ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు రెవెన్యూ అధికారులకు తమ భూమికి సంబంధించిన పత్రాలను వీఆర్వో, ఆర్ఐల ద్వారా కార్యాలయంలో సమర్పించి రోజులు గడుస్తున్నా డిజిటల్ సంతకం పేరుతో జ్యాప్యం చేస్తున్నట్లు ఆరోపించారు. తమకు హక్కు కలిగి ఉన్న వ్యవసాయ భూమిని వెంటనే ఆన్‌లైన్‌లో పొందుపరచి తగిన ధ్రువపత్రం (1బీ) పొందేలా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.